


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# సరిపడా ఎల్పీజీ ఉంది

- ఏపీకి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్
- ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందీ లేదు
- పైప్డ్ గ్యాస్ నెట్‌వర్క్ పెంచేలా కార్యాచరణ
- ఆర్టీజీఎస్‌నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

2

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా ఎల్పీజీ గ్యాస్ నిల్వలున్నాయని.. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ ఉంటే.. అదనంగా మరో 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ విశాఖలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, సిలెండర్ల పంపిణీ, పైప్డ్ గ్యాస్ నెట్‌వర్క్ సహా వివిధ అంశాలపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఏపీలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవని సీఎం స్పష్టం చేశారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా చూడాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు.



## లోకేష్.. ఆకస్మిక తనిఖీ!

మైలవరం పాఠశాలను తనిఖీ చేసిన విద్యా మంత్రి లోకేష్



4

### అమ్మవలసలో
## రైతన్నా మీ కోసం

గిరిజనులకు పాడి పశువుల పంపిణీ: మంత్రి సంధ్యారాణి 7



## 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

- ఒప్పందాలు కాకుండా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలి
- ఏపీఈడీబీ అధికారులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం
- మంగళగిరిలో ఏపీఈడీబీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి

3



## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులదే

- మారిటైం షిప్ బిల్డింగ్ కంపెనీతో ఉద్యోగావకాశాలు
- పరిశ్రమ పెడుతుంటే వైసీపీ విమర్శలు దుర్మార్గం
- మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

8



## వివేకా కేసులో నిజాలు దాచేస్తే దాగవు

- నిందితుడు అవినాష్‌రెడ్డి క్షేమమే ముఖ్యమా?
- జగన్.. ఏ మొహం పెట్టుకుని నీతులు చెబుతున్నారు?
- మంత్రి సత్యప్రసాద్

6



## నేటినుంచి దివ్యాంగ శక్తి

- దివ్యాంగులకు కొత్త పథకం ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి
- ఏపీఎస్ ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం
- 40శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు
- 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' విస్తరణ
- 12.76 లక్షలమంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది
- ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.207 కోట్ల ఖర్చు
- ప్రతి సెగ్మెంట్‌లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా పథకానికి శ్రీకారం

2

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాదికానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది. గతేడాది డిసెంబర్ 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాటిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈరోజు ఆ మాట నిలబెట్టుకున్నారు.



# సరిపడా ఎల్పీజీ ఉంది

- ఏపీకి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్
- ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందీ లేదు
- పైప్డ్ గ్యాస్ నెట్‌వర్క్ పెంచేలా కార్యాచరణ
- ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా ఎల్పీజీ గ్యాస్ నిల్వలున్నాయని.. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 14వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ ఉంటే..అదనంగా మరో 24వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ విశాఖలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, సిలెండర్ల పంపిణీ, పైప్డ్ గ్యాస్ నెట్‌వర్క్ సహా వివిధ అంశాలపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఏపీలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవని సీఎం స్పష్టం చేశారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలి పోకుండా చూడాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంచటంతోపాటు పంపిణీ కూడా మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గ్యాస్ సిలెండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు కుదించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్‌ల స్టాక్స్ లభ్యతను కూడా తెలుసుకోవాలని సూచించారు.

### పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తృతికి చర్యలు

ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పైప్డ్ గ్యాస్ కనెక్షన్లు, నెట్‌వర్క్ పెంపుపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మరింతగా విస్తరించే అంశంపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసే అంశంపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్, పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో ఎల్ఎన్‌జీని ఏపీకి కేటాయించేలా చేసుకుని.. 2 సీజన్లలో పైప్ ద్వారా కొండపల్లి వరకూ తీసుకు రాగలిగామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎనర్జీ ట్రాన్సిషన్ జరిగేలా వ్యయం తక్కువ అయ్యే ఇంధనాన్ని వినియోగదారులకు అందించాల్సి ఉందని స్పష్టం చేశారు. పైప్డ్ గ్యాస్ సరఫరాకు సంబంధించి తక్షణం చేయగలమన్న అంశంపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మెఘా గ్యాస్‌లు సహజ వాయువును సరఫరా చేస్తున్నాయని అధికారులు వివరించారు. 198 సీఎన్జీ స్టేషన్ల ద్వారా ఈ సరఫరా జరుగుతోందని తెలిపారు. 1.68 లక్షల డొమెస్టిక్ కనెక్షన్లు ఇచ్చేలా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం సీఎన్జీ, పీఎన్జీ నెట్వర్క్ ను మరింత విస్తృతంచేయాలని దిశానిర్దేశం చేశారు.అమరావతితో పాటు పట్టణ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ పెంచు కునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాలను పెంచేందుకు వీలుగా పెట్రోలియం కంపెనీలు కూడా సహకరించేలా కేంద్రంతో సంప్రదింపులు చేయాలన్నారు.

### త్వరలో ఏపీ వన్ యాప్ ద్వారా సేవలు

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులను సెన్సిటైజ్ చేయాలని సీఎం సూచించారు. సిటిజన్ సేఫ్టీ అవేర్‌నెస్ కింద వారికి సంక్షిప్త సమాచారాన్ని పంపించాలని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు లింక్‌ను యాప్ ద్వారా లేదా వాట్సప్ గవర్నెన్సు ద్వారా వినియోగదారులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. దీనికి సంబంధించి రూపొందిస్తున్న ఏపీ వన్‌యాప్‌ను త్వరితగతిన అందు బాటులోకి తేవాలన్నారు.డేటా లేక్, అవేర్‌ను ప్రభుత్వ శాఖలు ఏమేరకు వినియోగించుకున్నది గుర్తించాలని సీఎం సూచించారు. వేసవిలో అవేర్ ద్వారా సమాచారం తీసుకుని తాగునీరు, హీట్ వేవ్స్,పశుగ్రాసం సహ వివిధ అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మహిళలపై నేరాలు,డ్రగ్స్ నియంత్రణ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించేలా ప్రజల్లో విస్తృతమైన మార్పు వచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. గ్రామాల్లో వ్యర్థాలను తొలగించి చెత్తను వర్గీకరించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలను సర్క్యులర్ ఎకానమీకి వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయితీరాజ్, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్‌కుమార్, సురేశ్ కుమార్, దేవాదాయశాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, వివిధ పెట్రోలియం కంపెనీలు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులు హాజరయ్యారు.

# నేటినుంచి 'దివ్యాంగ శక్తి'

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాదికానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది. గతేడాది డిసెంబర్ 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాటిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈరోజు ఆ మాట నిలబెట్టుకున్నారు.

- దివ్యాంగులకు కొత్త పథకం ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి
- ఏపీఎస్ ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం
- 40శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు
- 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' విస్తరణ
- వెంటవచ్చే సహాయకులకు ఛార్జీల్లో 50 శాతం రాయితీ
- 12.76 లక్షలమంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ధి
- ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.207 కోట్ల ఖర్చు
- ప్రతి సెగ్మెంట్‌లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా పథకానికి శ్రీకారం




### 'స్త్రీశక్తి' బస్సులే 'దివ్యాంగ శక్తి'కి వర్తింపు

ప్రస్తుతం 40శాతంకంటే ఎక్కువ వైకల్యమున్న దివ్యాంగులకు, 100 శాతం కంటిచూపు కోల్పోయిన వాళ్లకు, 100 శాతం మూగ, చెవిటివారికి, అలాగే 40శాతంకంటే ఎక్కువ వైకల్యమున్న మానసిక దివ్యాంగులకు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్నవారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది. అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యమున్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అంటే దివ్యాంగులు ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణంచేసే వెసులుబాటు లభించింది. అంతేకాదు, వారితోపాటు వచ్చే సహాయకులకు బస్సుల్లో 50శాతం రాయితీ లభిస్తుంది.

### 4నుంచి 21వర్గాలకు పథకం విస్తరణ

ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు సౌకర్యాన్ని విస్తరించారు. శారీరక- మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్‌వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకే లబ్ధి చేకూరుతుండగా... పథకం విస్తరణతో ఇకపై 11.16 లక్షలమంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. వీరిలో పురుషులు 6.86 లక్షలమంది ఉన్నారు. అలాగే ఇప్పటివరకు 33,800 మంది సహాయకులకే రాయితీ లభిస్తుండగా... ఇకపై 1.60 లక్షలమంది సహాయకులకు 50శాతం రాయితీ లభించనుంది.దీంతో ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందే మొత్తం లబ్ధిదారుల సంఖ్య 2.05 లక్షలనుంచి 12.76 లక్షలకు పెరగనుంది.

### 7,264 బస్సుల్లో ఉచిత ప్రయాణం

ఈరోజు నుంచి స్త్రీశక్తి పథకం వర్తించే 7,264 బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఏపీఎస్ ఆర్టీసీలో సుమారు 73 శాతం బస్సులకు ఈ పథకాన్ని వర్తింప చేశారు. ఇప్పటికే దివ్యాంగులు, వారి సహాయకులకు మూడేళ్ల కాలానికి ఇచ్చిన పాసులు.. కొత్త పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసేందుకు ఉపయోగపడతాయి. ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్లలోని 134 కౌంటర్లలో దివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్స్‌ను సదరం యాప్‌తో అనుసంధానించినందున ఫిజికల్ సర్టిఫికేట్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారు.

### ఏడాదికి రూ.207 కోట్ల వ్యయం

ఈ పథక అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లు సబ్సిడీ అందిస్తుంది. దివ్యాంగుల్లో సామాజిక భాగస్వామ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమిది. స్త్రీ శక్తి పథకంతో రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక వెసులు బాటు, సాధికారత కల్పించింది. గతేడాది ఆగస్ట్ 15న స్త్రీశక్తి పథకం ప్రారంభిస్తే... ఈ మార్చి 15నాటికి... అంటే 7 నెలల్లో 52 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా చేశారు. దీనికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.1,826 కోట్లు రాయితీ భరించింది. మహిళల ఉచిత ప్రయాణాలకు రోజుకు ప్రభుత్వం రూ.8.57 కోట్లు ఖర్చు పెడుతోంది. సగటున 24.38 లక్షలమంది స్త్రీ శక్తిని వినియోగించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే ప్రతీ వందమందిలో 37మంది మగవాళ్లుంటే, 63మంది మహిళలే ఉంటున్నారు. ఇది స్త్రీ శక్తి పథకం ఎంతలా సూపర్ హిట్టయ్యిందో చెబుతోంది. దివ్యాంగ శక్తి కూడా ఇంతే ఆదరణ పొందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దివ్యాంగులకు సమాజంలో సరైన స్థానం, గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్న మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రవేశ పెట్టడం ద్వారా మరోసారి నిలబెట్టుకున్నారు.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం






- ఒప్పందాలు కాకుండా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలి
- ఏపీఈడీబీ అధికారులకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం
- మంగళగిరిలో ఏపీఈడీబీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి

మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ఏకైక లక్ష్యం కావాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు.మంగళగిరి సమీపం చినకాకానిలోని మయూరి టెక్‌పార్క్ భవనం ఐదో అంతస్తులో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) కొత్త కార్యాలయాన్ని లోకేష్ ప్రారంభించారు. ముందుగా టెక్ పార్క్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తూ... శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఏపీఈడీబీ ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తూ.. “గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన లక్ష్యం కావాలి. ఒప్పందాలు కాకుండా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలి. యువగళం పాదయాత్ర సమయంలో యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాను. జీడీ నెల్లూరులో పాదయాత్ర చేస్తున్న సమయంలో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయంవద్దని, తమ పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించాం. దేశానికి వచ్చిన వంద రూపాయల పెట్టుబడుల్లో 25 రూపాయాలు ఏపీకి వచ్చాయి. ఇందుకు ఈడీబీ బృందానికి అభినందనలు. సీఈవో సాయికాంత్ వర్మకు నా హృదయపూర్వక అభినందనలు” అని లోకేష్ పేర్కొన్నారు.

## ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి

గూగుల్, ఆర్సెలార్ మిట్టల్,టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాతసంస్థలు ఏపీని ఎంచుకు న్నాయి. ఇప్పుడు మనం మరింత స్పీడ్ పెంచాల్సిన అవసరముంది. ఎన్ని ఉద్యోగాలు కల్పించామన్నదే ముఖ్యం. రిలయన్స్ సీబీజీ ప్రాజెక్ట్ వల్ల పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయి. ఇది ప్రారంభం మాత్రమే. ఉద్యోగాల కల్పనే మన సింగిల్ ఎజెండాగా ఉండాలి. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతోపాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలి. ఛాలెంజ్‌గా తీసుకోండి. మన ఏకైక లక్ష్యం 20లక్షల ఉద్యోగాల కల్పన అని ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. మీ అందరూ మీకు కేటాయించిన క్లస్టర్‌లో నిపుణులుగామారాలి. ఇప్పటికే సుమారు 22క్లస్టర్లను గుర్తించాం.వర్టికల్ ఇంటిగ్రేషన్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పై దృషి సారించాలి. ఒప్పందం కుదుర్చుకున్న ప్రతి ప్రాజెక్ట్ గ్రౌండ్‌కావాలి. ప్రతిప్రాజెక్ట్‌ను సమీక్షించడం జరుగుతుంది.ఏ ప్రాజెక్ట్ ఇతర రాష్ట్రాలకు వెళ్లకూడదు. అధికారులు, సిబ్బంది ఉన్నతంగా ఆలోచించాలి. ఈనెల 23న రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తున్నాం. ఇంతటితో తృప్తిపడ కూడదు.ఎందుకు ఐదు స్టీల్ సిటీలు నిర్మించకూడదు? అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ చివరినాటికి ఉండవల్లి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ అందుబాటులోకి వస్తుంది. ప్రతిఒక్కరం ఎంతో కష్టపడుతున్నాం. దేశం, రాష్ట్రం, ఈడీబీ గర్వపడే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ ఎమ్.అభిషిక్త్ కిషోర్ ఇతర ఉన్నతాధికారులు ఎంటీ కృష్ణబాబు, సౌరభ్ గౌర్ తదితరులు పాల్గొన్నారు.












చైతన్యరథం

# ధన్యావాదాలు మోడీజీ!

## అభివృద్ధికి భూబదలాయింపుపై సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): మన డబుల్ ఇంజన్ ప్రభుత్వం అందించిన ఊపుతో మూలపేట పోర్టు అభివృద్ధికి మరింత బలం చేకూరిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "నౌపాడ సాల్ట్ ఫ్యాక్టరీ వద్దనున్న 385.24 ఎకరాల ఉప్పు భూమిని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు బదిలీ చేయడానికి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడం సంతోషాన్నిచ్చింది. సమర్థవంతమైన కార్యకలాపాల కోసం అనుసంధానాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించి, ఈ భూ బదిలీ పోర్టు అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సాధికారత దిశగా తీసుకున్న ఈ కీలకమైన చర్యకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు చెబుతున్నాను. ఓడరేవులు శ్రేయస్సు, పురోగతికి చోదకశక్తులుగా ఉంటూ, విక్షీయ భారత్‌కు దోహదపడాలన్న ఆయన దార్శనికతకు అనుగుణంగా, ములపేట పోర్టు ఇప్పుడు ఒక కీలక కేంద్రంగా ఆవిర్భవించడానికి సిద్ధంగా ఉంది. నిరంతర మద్దతు అందిస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు ధన్య వాదాలు" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పాతికేళ్ల సేవా ప్రయాణం అమోఘం

## అక్షయపాత్ర సంస్థకు సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్య రథం): పాతికేళ్ల అద్భుత సేవా మైలురాయిని చేరుకుని.. 5 బిలియన్ల భోజనాల మైలురాయిని సాధించిన అక్షతపాత్ర సంస్థను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "మానవాళికి సేవ చేయడం ద్వారా, అత్యంత అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం ద్వారా, మనం చూసినప్పటి కంటే మెరుగైన ప్రపంచానికి మరింత చేరువవుతాం. ఈ విషయంలో అక్షయపాత్ర సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పీఎం పోషణ్, అన్నా క్యాంటీన్లవంటి కార్యక్రమాలలో భాగస్వామిగా ఉంటూ, అన్ని వర్గాల ప్రజలకు తన భోజన కార్యక్రమాల ద్వారా సమాజానికి, ముఖ్యంగా పిల్లలకు శ్రద్ధగా సేవ చేస్తోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో రాష్ట్రపతి భవన్‌లో 25 సంవత్సరాల అద్భుతమైన మైలురాయిని చేరుకున్నందుకు, 5 బిలియన్ల భోజనాల మైలురాయిని సాధించినందుకు ఈ సంస్థకు అభినందనలు. సుపోషిత, సుశిక్షిత, వికసిత భారత్‌కు దోహదపడుతూ, దేశ భవిష్యత్తుకు పోషణ అందిస్తున్న వారికి నిరంతర విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సచివాలయంలో గౌరవప్రదంగా కలిసిన జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా.

# 'మీ సేవానిరతి అనన్య సామాన్యం'

## అక్షయపాత్ర ఫౌండేషన్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్య రథం): అక్షయపాత్ర ఫౌండేషన్ సేవానరి అనన్య సామాన్యమని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఫౌండేషన్‌కు కేంద్ర ప్రభుత్వం పరస్కారం లభించిన నేపథ్యంలో ఎక్స్ వేదికపై పోస్టుపెడుతూ.. "25ఏళ్లలో దేశవ్యాప్తంగా పాఠశాలల విద్యార్థులకు 500కోట్ల భోజ నాలు అందించి అరుదైన ఘనత సాధిం చారు. కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ్ పథకం పురస్కారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా హృదయపూర్వక శుభా కాంక్షలు. అక్షయ పాత్ర ఛైర్మన్ మధు పండిత్ దాస, వైస్ ఛైర్మన్ చంచలపతి దాస, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ రీజినల్ ప్రెసిడెంట్స్ వంశధార దాస, అక్షయపాత్ర యంత్రాంగం కృషికి తగిన గుర్తింపు లభించింది. పిల్లల ఆకలి తీర్చి పాఠశాల ల్లో హాజరు పెంచేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎనలేనిది" అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# లోకేష్.. ఆకస్మిక తనిఖీ!

- మైలవరం పాఠశాలను తనిఖీ చేసిన విద్యా మంత్రి లోకేష్
- మధ్యాహ్న భోజనం నాణ్యత స్వయంగా పరిశీలన
- తప్పు పునరావృతమైతే దండన తప్పదని అధికారులకు హెచ్చరిక
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుకు చర్యలకు ఆదేశం








మైలవరం (చైతన్య రథం) ఎన్టీఆర్ జిల్లా మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల మధ్యాహ్న భోజనం బాగాలేదంటూ పాఠశాల హెచ్ఎం డ్రామా ఆడించిన ఘటన నేపథ్యంలో మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు. కొత్తగా ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం నాణ్యతపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు చెప్పారు. ఘటన జరిగిన రోజు, అంతకుముందు భోజనం ఎలా ఉందని విద్యార్థులను మంత్రి అడిగారు. భోజనం బాగాలేకపోతే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఆ తర్వాత భోజనం నాణ్యతపై లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని చెప్పారు. ఇంకోసారి తప్పు జరగకుండా చూసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇటీవల మధ్యాహ్న భోజనం సరిగా లేదంటూ ఆహారాన్ని విద్యార్థులు డస్ట్ బిన్‌లో పడేసిన ఘటనపై సిబ్బందిని ఆరా తీశారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యత పరిశీలిస్తున్నారా? అని వాకబు చేశారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

### తప్పు పునరావృతమైతే కఠిన చర్యలే

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మీపై పవిత్ర బాధ్యత ఉంది. చిన్న సమస్యవున్నా తెలుసుకోవాలి, పరిష్కరించాలి. తప్పు పునరావృతమైతే దండన తప్పదు. నిర్లక్ష్యంగా ఎవరూ వ్యవహరించవద్దని మంత్రి హెచ్చరించారు. భోజనం నాణ్యతపై ప్రతివారం తల్లిదండ్రులకు ఫోన్ చేయాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యాబోధన తీరు, పాఠశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. ప్రతి పాఠశాల తనకు ముఖ్యమేనని, అడ్మిషన్ల పెంపుతోపాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల మెరుగుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని, అంగన్ వాడీ కేంద్రం పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మైలవరం ఘటన నేపథ్యంలో విద్యార్థులకు అందే మధ్యాహ్న భోజనం పథకంపై ఇటీవల సమీక్షించిన మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యత పరిశీలించాలని, బాగుందని నిర్ధారించాకే విద్యార్థులకు పెట్టాలని ఆదేశించారు. వారంలో ఒకరోజు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో ఒక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. భోజనం గురించి విద్యార్థులు చెబితే తల్లిదండ్రులు వెంటనే లీప్ యాప్ ద్వారా ఫిర్యాదులు, సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.





## రంజాన్ వేళ ప్రభుత్వం శుభవార్త

**- ఇమామ్, మౌజన్లకు వేతన బకాయిలు**

**- సీఎం హామీ ఇచ్చిన గంటల్లోనే విడుదల**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ఇమామ్, మౌజన్లకు రంజాన్ సందర్భంగా కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఇమామ్, మౌజ న్ల గౌరవ వేతనం నిమిత్తం రూ.45 కోట్లు విడుదల చేసింది. గత ఆరు నెలల బకాయిలను రంజాన్ సందర్భంగా ఒకేసారి క్లియర్ చేసింది. విజయవాడలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం చంద్ర బాబు హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధుల విడుదలకు ఆదేశిం చారు. రాష్ట్రవ్యాప్తంగా 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ కానుంది. 5,000 మంది ఇమా మ్‌లకు ఆరు నెలల వేతనం కింద రూ.30 కోట్ల చెల్లింపులు, 5,000 మంది మౌజన్లకు ఆరు నెలల వేతనం కింద రూ.15 కోట్లు జమ కానుంది.

## 164 మందికి ఉగాది పురస్కారాలు ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి (చైతన్యరథం): శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. కళారత్న అవార్డులకు 40 మందిని, ఉగాది పురస్కారాలకు 124 మందిని.. మొత్తంగా 164 మందిని ఎంపిక చేసింది. సాహిత్య విభాగంలో మన్నవ సత్యనారాయణ, ఆర్.ఎ.పద్మనాభరావు, నాగభైరవ ఆదినారాయణ, వెంకట సూర్యారావు, సుందరం, నారాయణరావు, కామేశ్వరరావు కళారత్న అవార్డులకు ఎంపిక య్యారు. గురువారం జరిగే ఉగాది వేడుకల్లో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# గిరిజనుల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి

**- ఉత్పత్తులకు జాతీయ స్థాయి మార్కెటింగ్**

**- వారి సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు**

**- గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్**



అమరావతి(చైతన్యరథం): గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే అమలులో ఉన్న పథకాలతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుం టామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. అమరావతి సచివాల యంలో మంగళవారం ఆయన సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజను లు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలు, గిరిజన సహకార సంస్థ (జీసీసీ) బలోపేతం, అభివృద్ధికి సంబంధించిన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, వైద్యసేవలు, విద్యా సౌకర్యాల సమస్యలను వివరించారు. గిరిజన రైతుల పంటలకు మద్దతు ధరలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలు పెంచడం, అటవీ ఉత్పత్తులకు సరైన మార్కె టింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. జీసీసీ ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా కొత్త పథకాలు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలను విస్తరించి మధ్యవర్తుల సమస్యను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కిడారి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలిపారు. జీసీసీ కార్యకలాపాలను ఆధునికీకరించి గిరిజన ఉత్పత్తులకు జాతీయ స్థాయి మార్కెట్ కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెంచే కార్యక్రమాలు కూడా తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

### సీఎంను కలిసిన పాణ్యం ఎమ్మెల్యే దంపతులు

అమరావతి(చైతన్యరథం): విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత, వెంకటరెడ్డి దంపతులు, అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా కలిశారు. ఏప్రిల్ 2న హైదరాబాద్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో గౌరు జనార్దన్‌రెడ్డి, సనాతనీల వివాహ వేడుకకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.



# ఒక్క ఫోన్ కాల్ చాలు.. స్పందిస్తా

**- ఆత్మకూరును అగ్రగామిగా నిలుపుదాం**

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



ఆత్మకూరు(చైతన్యరథం): ఒక్క ఫోన్ కాల్ చేస్తే స్పందిస్తా..ఆత్మకూరు మునిసిపాలిటి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు మంగళవారం ఆత్మీయ సత్కారం జరిగింది.కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో ఇకనుంచి ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి...సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. ఫోన్, వాట్సాప్ ద్వారా అయినా నాకు తెలిపితే చాలు.. వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం మంగళవారంతో ముగి సింది. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. వార్డు కౌన్సిలర్లను ప్రత్యేకంగా సత్కరించి పట్టు వస్త్రాలు బహూకరిం చారు. ఆత్మకూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లను పేరుపేరునా పలకరించి అభినందనలు తెలిపారు. రేపటి నుంచి ఆత్మకూరు మున్సిపాలిటీలో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన కొనసాగుతుంది. పట్టణ ప్రజలందరికీ ఏ ఒక్క వార్డులో కూడా ఎటువంటి సమస్యలు లేకుండా నిరంతరం పర్యవేక్షించేలా అధికారులకు సూచనలు చేశాం. ఎక్కడైనా సమస్య ఉంటే ఒక్క ఫోన్ కాల్ చేయండి చాలు... సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు.

# 108 అంబులెన్స్‌లను అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య

- **పదో తరగతి విద్యార్థులకు ఆటంకం కలిగిస్తారా**
- **తిరుపతిలో ఉన్మాదాలకు జగన్‌రెడ్డి బాధ్యత వహించాలి**
- **బీఆర్ నాయుడు కుటుంబంపై దాడి ఉన్మాద చర్యే**
- **పథకం ప్రకారం అలజడులు సృష్టిస్తున్నారు**
- **తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ ప్రకారమే చేస్తున్నారు**
- **కారకులను వెంటనే అరెస్టు చేయాలి**
- **శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజం**



మంగళగిరి(చైతన్యరథం): టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కుటుంబంపై వైసీపీ రౌడీ మూక దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మాట్లాడిన ఆయన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇందులో ప్రమేయం ఉన్న వాళ్లను వెంటనే అరెస్టు చేయాలని డీజీపీకి విన్నవించారు. తిరుపతిలో సోమవారం పక్క పథకం ప్రకారమే బీఆర్ నాయుడు కుటుంబంపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేశారని మండిపడ్డారు. వైసీపీ నాయకులు రౌడీలను పోగు చేసి.. వారికి బిర్యాని, మందు పంచిపెట్టి దాడికి ఉసిగొల్పారని ఆరోపించారు. రాళ్లు, కర్రలతో వారు బీఆర్ నాయుడు కుటుంబంపై విరుచుకు పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనలో బీఆర్ నాయుడు కుటుంబ సభ్యులు చాలా భయాందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. పోలీసులు చాకచక్యంతో వ్యవహరించి వారిని రక్షించారని తెలి పారు. వైసీపీ నాయకులే పథకం ప్రకారం ఈ దాడి చేయించా రని విమర్శించారు. ఈ ఘటనతో వైసీపీ నాయకులు మరోసారి సంస్కార హీనులని రుజువైందని దుయ్యబట్టారు.

**అంబులెన్స్ ఆపి ధర్నా చేయడం సిగ్గుమాలిన చర్య**

ప్రజల ప్రాణాలు కాపాడుతున్న 108 అంబులెన్స్ లను ఆపి వైసీపీ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుమాలిన చర్య అని రవి నాయుడు దుయ్యబట్టారు. నిన్న వైసీపీ ధర్నాలో అంబులెన్స్ సుమారు అర్ధ గంట వరకు అంబులెన్స్ వెళ్లకుండా ఆపి ఉన్మాద చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అంబులెన్స్‌లో ఉన్న ఆ ప్రాణానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. నాడు జగన్ ప్రభుత్వంలో 108 వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని విమర్శించారు. నేడు ప్రజలు వద్దకు సకాలంలో అంబులెన్స్‌లు వెళ్లి వారి ప్రాణాలను కాపాడుతుంటే వైసీపీ నాయకులు మాత్రం రాక్షసుల మాదిరి అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు.

**ధర్నాతో పదో తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు**

ప్రశాంతంగా ఉన్న తిరుపతిలో వైసీపీ నాయకులు పథకం ప్రకారం అలజడిలు సృష్టిస్తున్నారని విమర్శించారు. "ఇది పరీక్షల సమయం. విద్యార్థులు వేయి కళ్లతో పదో తరగతి విద్యార్థులు వారి మొదటి పబ్లిక్ పరీక్షలు రాయడానికి వెళ్తున్నారు. వైసీపీ ఉన్మాదులు మాత్రం వారిని వెళ్లకుండా అడు గడుగునా అడ్డుకున్నారు. కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా వైసీపీ రౌడీ మూకలు ప్రవర్తించారు. నేడు కూటమి ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా పదో పరీక్షలు ఎంతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

**బీఆర్ నాయుడుపై దాడిని ఖండిస్తున్నాం:**

"పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్‌గా ఉన్న బీఆర్ నాయుడుపై వైసీపీ గుండాలు పథకం ప్రకారం దాడి చేశారు. వైసీపీ నాయకులు రౌడీలకు మందు, బిర్యాని ఇచ్చి పోగు చేశారు. ఉదయానికే రౌడీలు వచ్చి బీఆర్ నాయుడు కుటుంబంపై దాడికి పాల్పడ్డారు. దాడిలో ఆ కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు లేకుంటే వారిని హత్య చేయడానికి కూడా వారు వెనకాడరు. పథకం ప్రకారమే ఈ దాడి జరిగింది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందు లో ప్రమేయం ఉన్న వాళ్లను వెంటనే అరెస్టు చేయాలి. దాడిని తెర వెనుక నుంచి నడిపించిన వాళ్ల పేర్లను పోలీసులు బయటపెట్టాలని కోరారు.

**తిరుమల పవిత్రతపై భూమన దాడి**

కోట్లాది హిందువుల ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవారిపై వైసీపీ నాయకులు ప్రతీ రోజు పథకం ప్రకారం దాడి చేస్తున్నారు. జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ ప్రకారమే ఇదంతా జరుగుతుంది. భక్తులను మనోభావాలకు గురి చేస్తూ అలజడిలు సృష్టిస్తున్నారు. తిరుమలకు వెళ్లే భక్తులను అడ్డుకుని శాంతి విఘాతాలు సృష్టిం చాలని వైసీపీ చూస్తుంది. ఇందులో భూమన కరుణాకర్‌రెడ్డి ప్రథమ పాత్ర పోషిస్తున్నాడు. రోజుకో డ్రామా పేరుతో అశాంతి ని రేకిస్తున్నారు. 365 రోజులు ప్రెస్‌మీట్ పెట్టి మరి శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నాడు. భూమన మనుష్యులే తిరుమలలో మందు, బిర్యానీలు పెట్టి అసత్య ప్రచారాలు చేస్తారు. గోశాలలో గోవులు చనిపోయాయని, పాత విగ్రహాల దగ్గర అనేక డ్రామాలు ఆడుతూ భూమన నిరంతరం తిరుమల పవిత్రపై దాడి చేస్తున్నాడు. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కానుకలు నుంచి బంగారం వరకు అన్ని దోచుకున్నారు. హుండీ నుంచి నెయ్యి వరకు తిరుమలను ఆర్థిక వనరులుగా మార్చుకు న్నారు. నేడు అసత్య ప్రచారాలతో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడు తిరుమ లలో ఎప్పుడు ధర్నాలు చేయలేదు. భక్తులను ఏనాడూ ఇబ్బంది లకు గురి చేయలేదు. రాష్ట్ర ప్రజలు వైసీపీ చేస్తున్న ఉన్మాద చర్యలను గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

# వివేకా కేసులో నిజాలు దాచేస్తే దాగవు

మంగళగిరి(చైతన్యరథం): వివేకా హత్య కేసులో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వారు ఇప్పుడు తమపై వచ్చిన ఆరోపణలను దాటవేసేందుకు ఇతరులపై నిందలు మోపుతూ ప్రజలను తప్పుదో వ పట్టిస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు.

వివేకా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ నిజాన్ని పాతిపెట్టడానికి ఎవరెవరు ఎలా ప్రయత్నించారో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. ఇటీవల ఆయన 7వ వర్ధంతి సందర్భంగా కుమార్తె సునీత వ్యక్తం చేసిన ఆవేదన ప్రతిఒక్కరినీ కదిలించింది. ఒక ఆడబిడ్డ అంతలా విలపిస్తుంటే స్పందించక పోగా.. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తితో ప్రెస్‌మీట్ పెట్టించడం జగన్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనం. అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ కాబట్టే ఇప్పటికీ అబద్ధా లతోనే కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు.



- నిందితుడు అవినాష్‌రెడ్డి క్షేమమే ముఖ్యమా?
- జగన్..ఏ మొహం పెట్టుకుని నీతులు చెబుతున్నారు?
- సునీతపై సానుభూతి లేకపోగా నీచ వ్యాఖ్యలా
- వైసీపీ అంటేనే "అబద్ధాల ఫ్యాక్టరీ"
- ఆడబిడ్డల మీద బురద చల్లే నీచులు మీరు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**రక్త చరిత్రను కప్పిపుచ్చే ప్రయత్నం**

హత్య జరిగిన రోజు మార్చి 15న ఉదయం 'గుండెపోటు' అని ప్రచారం చేశారు. ఆ తర్వాత 'రక్తపు వాంతులు' అన్నారు, చివరకు గొడ్డలితో చంపారని తేలింది. సొంత బాబాయిని అంత క్రూరంగా చంపితే నిందితులను పట్టుకోవాల్సింది పోయి వారిని కాపాడటా నికి జగన్ ప్రభుత్వం తాపత్రయపడింది. గూగుల్ టేకవుట్ ఆధా రాల ద్వారా ఎవరెవరు ఎప్పుడు ఫోన్ చేశారు, అక్కడ ఏం జరిగిం దనేది స్పష్టంగా బయటపడింది. సాక్ష్యాధారాలు తుడవాలని చూసిన వారు, గంగిరెడ్డి ఆసుపత్రి సిబ్బందితో కుట్లు వేయించిన వారు.. నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదం.

**అధికారాన్ని అడ్డుపెట్టుకుని నిందితుల రక్షణ**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ విచారణ కావాలని కోరిన జగన్..ముఖ్యమంత్రి కాగానే ఆ విచారణ వద్దు అని అడ్డుతగిలా రు.

అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయడానికి సీబీఐ అధికారులు కర్నూలు కు వెళితే బాంబులు వేస్తామని బెదిరించిన సంస్కృతి వీరిది. సొంత సోదరి సునీతపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఆస్తి తగాదాలంటూ తప్పుడు కథనాలు అల్లారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబా యి హత్యకు న్యాయం చేయలేకపోయిన వ్యక్తి..ఇప్పుడు ఆడబిడ్డల మీద బురద చల్లడం దారుణమని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చట్టానికి లోబడి పనిచేస్తుంది. వివేకా హత్య కేసులో సునీతమ్మకు త్వరలోనే న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి, పెట్టుబడులు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తుంటే.. వైసీపీ నాయకులు మాత్రం రౌడీయిజం, అరాచకాలకు పాల్పడుతున్నారు. ఎక్కడైనా వైసీపీ గుండాలు చిల్లర వేషాలు వేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఓఅండ్‌ఎం పనులు

- మే 15 నాటికి మరమ్మతులు పూర్తి చేయాలి
- జలవనరుల మంత్రి నిమ్మల ఆదేశం
- గత వైసీపీ ప్రభుత్వం గాలికొదిలిందని ధ్వజం



అమరావతి(చైతన్యరథం): వచ్చే ఖరీఫ్ ప్రారంభానికి ముందే అంటే మే 15 నాటికే ఓ అండ్ ఎం పనులు పూర్తి చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఓ అండ్ ఎం పనులపై ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఎన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి ఇరిగేషన్ పనులు చేసినా నిర్వహణ సరిగా లేకపోతే..అంటే ఓ అండ్ ఎం పనులు ఏటా చేయకపోతే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు. వందల, వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం మెయింటెన్స్ కూడా లేకుండా గాలికొది లేసిందని మండిపడ్డారు. గత ప్రభు త్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి తీయకపోగా, షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయలేదన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్ట లేదని చెప్పారు. గత పాలకులు చేసిన తప్పిదాలే మన పాలిట శాపాలయ్యాయని అన్నారు. వీటిని సరిచేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో నిర్వహణ పనుల నిమిత్తం 200 కోట్లు కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం మొదటి రెండేళ్లలోనే రూ.878 కోట్లు మంజూరు చేసి ఖర్చు చేశామని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని 2026 ఖరీఫ్ ప్రారంభానికి ముందే నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలన్నారు. అందుకుగాను ఓ అండ్ ఎం పనులు తక్షణ మే చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అంతేకాక అత్యవసర పనులన్నీ అత్యంత నాణ్యతతో చేయాలని సూచించారు. రైతుల అవసరాల కోసం చెరువుల్లో పూడిక తీసిన మట్టిని, క్యూబిక్ మీటర్ రూపాయికే, రైతులకు సరఫరా చేసేలా అనుమతులు కూడా ఇచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీఎస్‌తో అజయ్ మిశ్రా బృందం భేటీ



అమరావతి(చైతన్యరథం): తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా (టీఏఎస్ఏ) మేజర్ జనరల్ అజయ్ మిశ్రా నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం ఏపీ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.సాయిప్రసాద్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయిం ది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆర్మీ సంబంధిత యూనిట్లు ఇతర అంశాలకు సంబంధించి భూములు కేటాయింపు తదితర అంశా లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కల్నల్ సురేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరులో ఇఫ్తార్ విందు

*పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి*



ఆత్మకూరు(చైతన్యరథం): మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే 27వ ఉపవాసం రోజున ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి రహమతీయ మసీదులో సామూహిక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ప్రత్యేక ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరులో షాదీ మంజిల్‌ను మంజూరు చేస్తూ ముస్లింలకు మంత్రి ఆనం వరాల జల్లు కురిపించారు.

**సంగంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

సంగం మండలం అన్నారెడ్డిపాలెంలో మంత్రి ఆనం పర్యటించారు. రూ.1.68 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల కు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రభుత్వ రాజముద్రతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అన్నారెడ్డిపాలెం గ్రామంలో రూ.36 లక్షలతో గ్రామ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జల జీవన్ మిషన్ (జీజీవీ) కింద రూ.69 లక్షలతో తాగునీటి పథకం పనులకు శంకుస్థాపన చేశారు. పల్లిపాలెంకు రూ.31 లక్షలతో అంతర్గత పైపులైన్లతో తాగునీటి పథకం పనులకు శంకుస్థాపన చేశారు. పల్లిపాలెం వినాయక స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలతో భూమిపూజ చేశారు. రూ.8.5 లక్షలతో నిర్మిం చిన కల్వర్టును ప్రారంభించారు. రూ.9 లక్షలతో నిర్మించిన సచివాలయం సీసీ రోడ్డు, అరుంధతివాడలో రూ.9 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవాలు చేశారు.

# డి.ముప్పవరంలో మంత్రి దుర్గేష్ ఆకస్మిక తనిఖీ

- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాల పరిశీలన
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంపై ఆరా



నిడదవోలు(చైతన్యరథం): నిడదవోలు నియోజకవర్గ పర్యటన లో భాగంగా పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం డి.ముప్పవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సందర్శనలో భాగంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో సరదాగా గడిపారు. పాఠ్యపుస్తకాన్ని చేతబూని విద్యార్థులను ప్రశ్న లు అడిగి వారి విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై తెలుసుకున్నారు. వంట గదిని తనిఖీ చేసి, వంట ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా? రాగి జావ రుచిగా ఉందా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన మెనూలో ఏవైనా పదార్థాలు తక్కువైతే ధైర్యంగా అడిగి తీసుకోవా లని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో వస్తున్న విప్లవాత్మక సంస్కరణలను ప్రస్తావిం చారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సాయంపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఆరా తీశారు. విద్యార్థి మిత్ర కిట్‌ను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణపై వివరాలు ఆరా తీశారు. తక్షణమే సొంత భవనంలోకి మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఐసీడీఎస్ పీడీని ఫోన్ ద్వారా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల నూతన భవన నిర్మాణాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల బోధనా తీరుపై విద్యార్థుల నుంచి సానుకూల స్పందన రావడంతో వారిని అభినందించారు.



# అమ్మవలసలో రైతన్నా మీ కోసం

**- గిరిజనులకు పాడి పశువుల పంపిణీ**

**- పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

విజయనగరం(చైతన్యరథం): పాచిపెంట మండలం అమ్మవ లస గ్రామంలో "రైతన్నా- మీ కోసం"లో నియోజకవర్గ "మెగా పాడి పశు వుల పంపిణీ" కార్యక్రమాల్లో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ట్రైకార్ ద్వారా అన్ని ఐటీడీఏలకు రూ.20 కోట్లతో గిరిజనులకు పాడి పశువులు అందజేశారు. సాలూరులో మొత్తం 451 యూనిట్లు (902 పశువులు) పంపిణీ రూ.5.86 కోట్ల వ్యయంతో జరిగింది. ఒక్క యూనిట్ ధర రూ.65,000- 75% సబ్సిడీ ప్రభుత్వం, 25% లబ్ధిదారుడి వాటా ఉంది. పశువులకు ఇన్సూరెన్స్, రవాణా సదుపాయం కల్పించారు. మండలాల వారీగా మక్కువ 254, పాచిపెంట 218, సాలూరు 136 పశువులు అందజేశారు. ఒక్క పశువు రోజుకు 8 నుంచి 12 లీటర్ల పాలు ఇస్తుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన కుటుంబాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. అనంతరం "మన్యం బల సంబరం" ద్వారా పశుసంపదపై అవగాహన జరిగింది. 202 దూడల ప్రదర్శన నిర్వహించారు. 50% సబ్సిడీతో పశు ఆహారం పంపిణీ చేశారు. 11,931 మందికి లబ్ధి చేకూరింది. ఎఫ్ఎండీ టీకా కార్యక్రమం ప్రారంభించారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ ద్వారా గ్రామాల వద్దే వైద్య సేవలు నిర్వహిస్తారని తెలిపారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

- **రాయచోటికి రూ.128 కోట్లకు పైగా నిధులు**
- **సాస్కి నిధుల కింద మరో 12 రహదారులు**
- **నిర్మాణానికి రూ.21.46 కోట్లు మంజూరు**
- **మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



రాయచోటి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తుందని రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి నియోజకవర్గానికి మంజూరైన గ్రామీణ రహదారులకు సంబంధించి చిన్నమండెం మండలంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి భూమిపూ జ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రహదారులు ఎంతగానో తోడ్పడతాయని రహదారు ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపా రు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి భారీ నిధుల మంజూ రుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు పథకాల ద్వారా గణనీయమైన నిధులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నాబార్డ్ నిధుల కింద నాలుగు రహదారుల నిర్మాణానికి సుమారు రూ.4.50 కోట్లు మంజూరై పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. పీఎంజీఎస్‌వై 3 పథకం కింద ఆరు రహదారుల నిర్మాణానికి రూ.12.85 కోట్లు మంజూరై పనులు పూర్తి అయ్యాయని తెలిపారు.

# టాలెంట్ సెర్చ్‌లో విద్యార్థుల ప్రతిభ

**- విద్యార్థులకు మంత్రి డోలా బహుమతులు**

కొండపి(చైతన్యరథం): ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లెవెల్ -2 ఎగ్జామ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి బహుమతులు అందజేశా రు. ఇటీవల ఒంగోలులో నిర్వహించిన జాతీయస్థాయి పరీక్షలో సింగరాయకొండ శ్రీచైతన్య టెక్ నో స్కూల్ బ్రాంచ్‌కి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. మునగపాటి రుత్విక్ (6వ) గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ సాధించాడు. తోట నిఖిలేష్ యాదవ్ (3వ) తరగతి మొదటి బహుమతి టాబ్ సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డీన్ శ్రీనివాసరావు, ప్రైమరీ ఇన్‌చార్జి అమరవేణి, ఏవో మధుబాబు పాల్గొన్నారు.




# మద్యం కుంభకోణంలో అన్ని వేళ్లూ మీ వైపే

- **జేబులు నింపుకోవడమే జగన్‌రెడ్డి పాలసీ**
- **అదాన్‌ను అడ్డం పెట్టుకుని వేల కోట్లు కొల్లగొట్టారు**
- **వింత బ్రాండ్లతో ప్రజల ప్రాణాలు తీశారు**
- **వారి మరణాలకు సమాధానం చెప్పాలి**
- **మీ బినామీలు పట్టుబడితే స్పందించరే**
- **ఈ పాపంలో మీకు వాటా ఉన్నట్లే కదా**
- **అవినీతి జరగలేదని చెప్పే దమ్ము మీకుందా?**
- **ఉత్తమ నటుడు అవార్డు మీకే ఇవ్వాలి**
- **సిట్ దర్యాప్తుతో గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయా**
- **కుంభకోణంలో అన్ని వేళ్లూ మీ వైపే**
- **మీ డ్రామాలు సాగవు..వదిలిపెట్టేది లేదు**
- **అంతిమ లబ్ధిదారుడిని అరెస్ట్ చేయాలి**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**



మంగళగిరి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.3,500 కోట్ల భారీ మద్యం కుంభకోణం కేవలం ఆంధ్రప్రదేశ్‌నే కాకుండా దేశం మొత్తాన్ని విస్మయానికి గురిచేసిం దని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. అధికార బలంతో సామాన్యుల ప్రాణాలను పణంగా పెట్టి, మద్యం మాఫియాను ప్రోత్సహించిన తీరు అత్యంత దారుణమని విమ ర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య చంద్రబా బు అమలు చేసిన అత్యుత్తమ మద్యం విధానాన్ని తుంగలో తొక్కి, కేవలం తన జేబులు నింపుకోవడానికే జగన్‌రెడ్డి కొత్త మద్యం పాలసీని తెచ్చారు. అదాన్ డిస్టిలరీస్‌ను అడ్డం పెట్టుకుని వేల కోట్లు కొల్లగొట్టారు. రాష్ట్రంలో ఎక్కడా లేని వింత బ్రాండ్లను ప్రవే శపెట్టి, ప్రజల ప్రాణాలతో జగన్‌రెడ్డి ఆటలాడుకున్నారు. జే-బ్రాండ్లలో డైదల్, ఐసోపోలిక్ యాసిడ్ వంటి భయంకరమైన విష పదార్థాలు ఉన్నాయని లాబొరేటరీ రిపోర్టులు నెత్తీనోరు బాదుకు న్నా గత ప్రభుత్వం వినలేదు. కేవలం కమీషన్ల కోసం ప్రజల బలహీనతను ఆసరాగా చేసుకుని ఆ విషాన్ని తాగించి దాదాపు 30,000 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే. ఈ కల్తీ మద్యం వల్ల 35 లక్షల మంది కిడ్నీలు, లివర్లు దెబ్బతిని కళ్లు కనపడకుండా పోయాయి. వేలాది మంది యువత అచేతనంగా మారి దివ్యాంగులయ్యారు. నిషా ఎక్కించడమే లక్ష్యం గా విషాన్ని అమ్మిన నాటి ప్రభుత్వానిది బాధ్యతారాహిత్యం కాదా? ఈ 30 వేల మంది మరణాలకు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

### జగన్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. దీంతో సెప్టెంబర్ 23, 2024న సీఐడీ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత ఫిబ్రవరి 5, 2025న ఐజీ స్థాయి అధికారి రాజశేఖర్ బాబు నేతృత్వంలో వేసిన 'సిట్' విచారణలో ఒక్కొక్క అవినీతి తిమింగలం బయటకు వస్తోం ది. ఏ ప్రలోభాలకు లొంగకుండా సిట్ అధికారులు చట్టబద్ధంగా దర్యాప్తు చేస్తుంటే జగన్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాజ్ కసిరెడ్డి ఐటీ సలహాదారు పేరుతో మద్యం కుంభకోణానికి స్కెచ్ వేసిన ప్రధాన సూత్రధారి ఇతనే. ఎన్నికల ఖర్చుల కోసం కోట్లాది రూపాయలు వెనకేయాలని జగన్‌రెడ్డి చెప్పినట్లు స్వయం గా ఇతనే ఒప్పుకోవడం గమనార్హం. వాసుదేవరెడ్డి (ఐఆర్ఎస్) మద్యం శాఖతో అసలు సంబంధమే లేని ఈ వ్యక్తిని డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి బేవరేజెస్ ఎండీగా, డిస్టిలరీస్ కమిషనర్‌గా కూర్చోబె ట్టారు. అవినీతి సొమ్మును ఎలా మాయం చేయాలో ఆయనకు ఉన్న "టాలెంట్" చూసే జగన్‌రెడ్డి ఆయన్ని తెచ్చుకున్నారు. ముఖ్య మంత్రి కార్యాలయంలో అత్యంత కీలక వ్యక్తి, ప్రిన్సిపల్ సెక్రటరీ ధనంజయరెడ్డి ప్రమేయం లేకుండా రాష్ట్రంలో ఏదీ జరగదు. ఆయన్ని, అలాగే ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అరెస్ట్ చేస్తే జగన్‌రెడ్డి నోరు మెదపలేదు. మీ కారులోనే తిరిగే ఓఎస్డీ అరెస్ట్ అయితే కనీసం స్పందించరా? మీ బినామీలు పట్టుబడితే మీకు సంబంధం లేనట్లు నటించడం మీ నైజం. రూ.3500 కోట్లు గుప్పిట్లో దాస్తే దాగిపోయేవి కావు.

### దోషులు ఎవరైనా కటకటాల వెనక్కి

మీ అవినీతి దాహానికి 30 వేల మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. 35 లక్షల మంది ఆరోగ్యం పాడై అచేతనంగా మారిపోయారు. ఇంత జరుగుతున్నా "నాకు తెలియకుండా ఏం జరగలేదు" అని ఒక్క మాట కూడా అనలేని జగన్ రెడ్డి.. ఈ పాపంలో మీకు వాటా ఉన్నట్లే కదా? మీ నాయకులు, మీ ఆఫీసు వ్యక్తులు అరెస్ట్ అవుతుంటే ఎందుకు గగ్గోలు పెట్టడం లేదు? అవినీతి జరగలేదని చెప్పే దమ్ము మీకుం దా? దేశం మొత్తం ఈ కుంభకోణం చూసి ఉలిక్కిపడుతుంటే, జగన్‌రెడ్డి మాత్రం మహానటుడిలా నటించడం సిగ్గుచేటు. అన్ని వేళ్లూ జగన్‌రెడ్డి వైపే చూపిస్తున్నాయి. చట్టం తన పని తాను చేస్తోంది, దోషులు ఎవరై నా సరే కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే.. ప్రజలు ఎవరు దోషులో గమనించాలని కోరారు.

### ఉత్తమ నటుడి అవార్డు మీకే ఇవ్వాలి

జగన్‌రెడ్డి గారూ.. గత ఐదేళ్లు మీరు రాష్ట్రాన్ని పాలించారా లేక ఒక ఫ్యాక్షన్ ముఠాను నడిపారా? ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్‌ను ఐఏఎస్ ఇప్పిస్తామని లోబరుచుకున్నారు. మీ ఎంపీ మిధున్‌రెడ్డి, మీ అనుచరుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ అయితే నోరు ఎందుకు విప్పడం లేదు? మీ కంట్లో దూలం (రూ.3500 కోట్ల అవినీతి) పెట్టుకుని..ఎదుటివారి కంట్లో నలుసు వెతుకు తారా? నిన్న హైదరాబాద్‌లో గద్దర్ అవార్డులు ఇచ్చారు.. నిజానికి ఉత్తమ నటుడు అవార్డు మీకే ఇవ్వాలి. మీ వాళ్లు అవినీతి చేస్తూ అడ్డంగా దొరికిపోతుంటే, ఏమీ తెలియనట్టు మీరు వేసే వేషాలు చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారు. అమాయకుడు అని మీరు సర్టిఫికెట్ ఇచ్చిన రాజ్ కసిరెడ్డి.. అమాయకుడైతే వేరే పేరుతో దొంగ పాస్‌పోర్టు ఎందుకు తీసుకుంటాడు? దుబాయ్‌కి ఎందుకు పారిపోతాడని విమర్శించారు. ఇప్పటికే రూ.441 కోట్లు ఈడీ సీజ్ చేస్తే అది చిన్న అమౌంట్ అని మీరు తీసిపారేస్తారా? అవినీతి సొమ్ము పంపకాల్లో రాజ్ కసిరెడ్డి, శరత్ చంద్ర తన్నుకున్న మాట వాస్తవం కాదా? ఆ డబ్బు అంతా చివరికి మీ దగ్గరికే కదా చేరిం ది. ఈ అవినీతి డబ్బును బంగారంగా మార్చారు, షెల్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారంటూ మాట్లాడుకుంటున్నారు. ఆ సొమ్మంతా ఎక్కడుందో మీరే చెప్పాలని ప్రశ్నించారు.

### అసలు రంగు బయటపడింది

సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సిట్ ముందు లొంగిపోయిన అవినాష్‌రెడ్డి అసలు రంగు ఇప్పుడు బయటపడింది. 2019-24 మధ్య ఈ రాష్ట్రం లో జరిగిన ప్రతి మద్యం సీసా అమ్మకంలోనూ, ప్రతి పైసా దోపిడీలోనూ ఇతని హస్తం ఉంది. ఈయన కేవలం నిందితుడు మాత్రమే కాదు, మద్యం సిండికేట్‌ను నడిపించిన 'ఎగ్జిక్యూషన్ స్ట్రాటజిస్ట్' అని సిట్ తేల్చిచెప్పింది. సిట్ విచారణలో అవినాష్ రెడ్డి గొంతు విప్పాడు. "ఇది 2019-24 వరకు పనిచేసిన గుండె.. అన్నీ జగన్‌రెడ్డి చెప్పినట్లే జరిగాయి" అని పరోక్షంగా ఒప్పుకుంటుంటే..జగన్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదు? విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు నేతృత్వంలోని సిట్ చాలా వేగంగా దర్యాప్తు చేస్తోంది. అవసరమైతే దుబాయ్ వెళ్లి కూడా విచారణ చేయాలని మేము కోరుతున్నాం. సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ కూడా క్లియర్‌గా చెప్పింది.. విచారణ జరగాల్సిందే.. బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదని చెప్పింది. అరెస్ట్ అయిన ప్రతిఒక్క రూ మీ వైపే వేలు చూపిస్తున్నారు. జగన్‌రెడ్డి ఆనాడు రూ.43 వేల కోట్ల అవినీతిపై సీబీఐ కేసుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.. ఇప్పుడు రూ.3500 కోట్ల మద్యం కుంభకోణం బయటపడితే మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తున్నారు. కానీ ఇక మీ డ్రామాలు సాగవు. ఈ కుంభకోణానికి అంతిమ లబ్ధిదారు ఎవరో తేలే వరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

చైతన్యరథం

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులదే

- మారిటైం షిప్ బిల్డింగ్ కంపెనీతో ఉద్యోగావకాశాలు
- మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి
- హార్బర్‌పై ఎలాంటి అనుమానాలకు చోటు లేదు
- పరిశ్రమ పెడుతుంటే వైసీపీ విమర్శలు దుర్మార్గం
- పెట్టుబడులు అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



నెల్లూరు(చైతన్యరథం): జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రైవేటీక రణ చేస్తున్నారనే వైసీపీ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్ కంపెనీ ఏర్పాటుతో మత్స్యకారుల జీవనో పాధికి ఎలాంటి ఇబ్బంది ఉండబోదని తెలిపారు. ఈ మేరకు నెల్లూరు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, మత్స్యకార సంఘ నాయ కులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మత్స్యశాఖ అధికా రులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హార్బర్ వివరాలు వెల్లడించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సముద్ర తీరం ప్రాంతం ఉన్న అనేక రాష్ట్రాలు షిప్ బిల్డింగ్ కంపెనీల ఏర్పాటు కోసం పోటీ పడుతుంటే.. దాన్ని ఏపీకి తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది. సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక నాయకుల సహకారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీ రింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటు వల్ల మత్స్య సంపద ఎక్కడ ఉందో, సైక్లోన్ అల్ప పీడనాల వల్ల సముద్రంలో ఇరుక్కున్న వారిని రక్షిం చేందుకు అవకాశాలు పెరుగుతాయి. సుమారు రూ.2500 కోట్ల పెట్టుబడులతో 29 ఎకరాలలో డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటు చేస్తుం టే వైసీపీ నేతలు విమర్శలు చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

### దేశంలోనే తొలి షిప్ బిల్డింగ్ కంపెనీ

రాష్ట్రంలో ఫిషింగ్ హార్బర్లకు నాంది పలికింది చంద్రబాబు నాయుడు. నాణ్యమైన పద్ధతిలో మత్స్య సంపదను ప్రాసెసింగ్ చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందాలని ప్రాసెసింగ్ రంగానికి ప్రోత్సాహకాలు అందించిన ఘనత కూటమి ప్రభు త్వానిదే. అటానమస్ డిఫెన్స్ షిప్ బిల్డింగ్ కంపెనీకి నారా లోకేశ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేస్తే వైసీపీ నేతలు సిగ్గుమాలిన విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశ రక్షణకు అవసరమైన షిప్స్ తయారుచేసి... వాటిని సముద్రంలో వదిలేందుకు వీలుగా హార్బర్ లో 150 మీటర్లు మాత్రమే వారు కోరారు. దానిపై ఇంకా చర్చలు జరుగుతున్నాయి. దేశంలోనే తొలి షిప్ బిల్డింగ్ కంపెనీగా అటా నమస్ మారిటైం షిప్ బిల్డింగ్ కంపెనీ రికార్డులు సృష్టిస్తోంది. ఇదే స్ఫూర్తితో మచిలీపట్నం, దుగరాజపట్నం లాంటి ప్రాంతాల్లో కూడా షిప్ బిల్డింగ్ కంపెనీలు రాబోతున్నాయి. కృష్ణపట్నం పోర్టు రాకతో నెల్లూరు రూపం మారిపోయింది. పోర్టులతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అలాంటి పెట్టుబడులను అడ్డుకోవ డానికి వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

### భయాందోళనలు రేకెత్తిస్తే సహించేది లేదు

ఐదేళ్ల వైసీపీ పాలనలో 900 కంపెనీలు తరిమేశారు. కానీ కూటమి అధికారంలోకి రాగానే 25 పాలసీలు తీసుకొచ్చాం. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి వస్తున్నాయి. గత ఏడాది కాలం లో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో ఏపీకి 25 శాతం వచ్చాయి. గత ఐదేళ్లు ఏపీలో పెట్టుబడి పెట్టాలంటే భయపడే పరిస్థితి నుండి.. నేడు ఏపీలో పెట్టుబడికి అవకాశం వస్తే చాలు అనే పరిస్థితికి ఎదిగాం. ఫిషింగ్ హార్బర్ అనుబంధ సంస్థల కోసం 114 ఎకరాలు అప్పట్లోనే అదనంగా సేకరించారు. అందులో 29 ఎకరాలు మాత్రమే ఇప్పుడు ఈ షిప్ బిల్డింగ్ కంపెనీకి ఇస్తున్నారు. అంత మాత్రానికే ప్రైవేటుపరం అయిపోయినట్లుగా వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు. ఫిషింగ్ హార్బర్‌లో జెట్టీలు ప్రైవేటు పరం అయ్యే ప్రసక్తే లేదు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించి వైసీపీ నేతలు పబ్బం గడుపుకుంటామంటే సహించమని హెచ్చరించారు.

### మత్స్యకారులకు సబ్సిడీ పెంపునకు చర్యలు

తమిళనాడు నుంచి వచ్చే పడవలతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు. అవసరమైతే తమిళనాడు ప్రభుత్వంతో చర్చిస్తాం. ప్రధాన మంత్రి మత్స్య యోజన పథకం ద్వారా కొన్ని రాష్ట్రాల్లో 60 శాతం సబ్సిడీ వస్తుం టే.. ఏపీలో 40 శాతం మాత్రమే వస్తోందని మత్స్యకార సోదరులు తెలిపారు. వారి సూచనల మేరకు కేంద్రంతో చర్చిస్తాం. మత్స్యకా రుల స్థితిగతుల్ని బాగుచేసేందుకు ప్రయత్నిస్తాం. మత్స్యకారుల మధ్య గొడవలు పెట్టేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థి తుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు బీదా రవిచంద్ర, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, రాంగోపాల్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కోటం రెడ్డి గిరిధర్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం


తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వ హించారని చెప్పారు.

కాగా ఈ ఆగమ ప్రక్రియలో నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర ”పరిమళ” జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించా రు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, జేఈవో (విద్య/వైద్యం) శరత్, సీవీఎస్‌వో మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## గాజువాకలో మంత్రి నారాయణ పర్యటన

- పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- పలు అభివృద్ధి పనుల ప్రారంభం



విశాఖపట్నం(చైతన్యరథం): గాజువాకలో మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభించారు. గాజువాక జోన్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. 76వ వార్డు హెచ్ బీ కాలనీలో అల్లూరి సీతారామరాజు పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో డంపింగ్ యార్డు అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిస్తున్నాం. గాజువాకలో 4.75ఎకరాల్లో అన్ని రకాల వసతులతో పార్కును ప్రారంభించాం. గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసింది. మునిసిపాలిటీల్లో ప్రజలు కట్టిన పన్నులు ఇతర అవసరాలకు మళ్లించేసింది. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన రూ.1700 కోట్లు నిధులు ఇంకా మునిసిపా లిటీలకు రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మునిసిపా లిటీల నిధులు అక్కడే ఖర్చు చేసేలా గ్రీన్ ఛానల్ తీసుకొచ్చాం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు 14 వేల కోట్లతో టెండర్లు పిలిచాం. రాబోయే రెండేళ్లలో మునిసిపాలిటీల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. 5000 కోట్లతో పలు నగరాల్లో పక్కా డ్రెయిన్లు నిర్మిస్తున్నాం. కేంద్రం నుంచి వచ్చే మరో 4000 కోట్లతో తాగునీరు, డ్రెయిన్లు, రోడ్లు, లైట్లు ఏర్పాటు చేస్తాం. మిషన్ మోడ్‌లో మునిసిపాలిటీలను అభివృద్ధి చేసేలా ముందుకెళ్తున్నాం. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై రైట్స్ సంస్థతో కేంద్రం సర్వే చేయిస్తుంది. నివేదిక వచ్చిన తర్వాత కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్ట్ చేపడతామని తెలిపారు.

## ఇఫ్తార్ విందులో మంత్రి స్వామి



కొండపి(చైతన్యరథం): రంజాన్ మాసం సందర్భంగా సింగరా యకొండ మంగళవారం ఇఫ్తార్ విందులో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభు త్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుంది. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఈ ఏడాది బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి రూ.6,090 కోట్లు కేటాయించాం. ఇమామ్‌లు, మౌజామ్‌లకు గౌరవ వేతనాలు పెండింగ్ బకాయిలు రూ.45 కోట్లు విడుదల చేశాం. ఉర్దూ ఘర్, షాదీఖా నాల నిర్మాణాలకు రూ.2.85 కోట్లు మంజూరు చేశాం. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని వివరించారు. హజ్ యాత్రకు వెళ్ళే పేద ముస్లింలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.

చైతన్యరథం

### 'యూనివర్సల్ హెల్త్ పాలసీ'తో

# నేతన్నల ఆరోగ్యానికి భరోసా

- చేనేత రంగానికి అండగా కూటమి ప్రభుత్వం
- వారికి మేలు చేసేలా పథకాల రూపకల్పన
- ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్ అమలు
- 8 నెలల్లో ధర్మవరం మెగా క్లస్టర్ ప్రారంభిస్తాం
- అక్కడ ఆప్కో షోరూమ్‌ను ఏర్పాటు చేస్తాం
- చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌పై అవగాహన సదస్సు
- పాల్గొన్న వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం/శ్రీసత్యసాయి(చైతన్యరథం): నేతన్నల ఆరోగ్య రక్షణ కు భరోసా ఇస్తూ యూనివర్సల్ హెల్త్ పాలసీలో వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామన్నారు. ధర్మవరం పట్టు చీరకు మరింత ప్రాచుర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.38 కోట్లకు పైగా నిధులతో ఏర్పా టు చేస్తున్న ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఎనిమిది నెలల్లో ప్రారంభించనున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఏర్పాటు చేయబోయే మెగా హ్యాండ్ల్యూమ్ క్లస్టర్‌పై చేనేత కార్మికు లకు సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి పాల్గొని మంత్రి సవిత ప్రసంగించా రు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ధర్మవరంలో రూ.38 కోట్లకు పైగా నిధులతో మెగా హ్యాండ్ల్యూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఈ క్లస్టర్ ఏర్పాటుతో ఎనిమిది వేల మంది మహిళలకు ప్రత్యక్ష ఉపాధి కలగనుంద న్నారు. ధర్మవరం మెగా హ్యాండ్ల్యూమ్ క్లస్టర్‌ను ఎనిమిది నెలల్లో ప్రారంభించనున్నామని వివరించారు. ఈ క్లస్టర్ ఏర్పాటులో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాత్ర కీలకమన్నారు. ఆయన కృషి వల్లే ధర్మవరంలో మెగా హ్యాండ్ల్యూమ్ క్లస్టర్ ఏర్పాటవుతోందని తెలిపారు.

**త్వరలో నేతన్నలకు భరోసా**

ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు తెలిపారు. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేసే నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల ఏడాదికి మగ్గం నేతన్నలకు ఏడాదికి రూ.8,640, మరమగ్గం నేతన్నలకు రూ.21,600 ఆదా అవుతుందన్నారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించ నున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా రూ.వెయ్యి ఇవ్వనున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పెన్షన్లు ఇస్తున్నాం. త్రిఫ్ట్ ఫండ్ నిధులు విడుదల చేశామని, చేనేత సహకార సంఘాలకు బకాయిలు కూడా చెల్లిస్తు న్నామని వెల్లడించారు.

**ధర్మవరంలో ఆప్కో ఏర్పాటు**

గతంలో కంచి పట్టు చీరలకు డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ధర్మవరం పట్టు చీరల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నా రని వెల్లడించారు. ధర్మవరం పట్టు చీరలో నాణ్యత, నైపుణ్యాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఓడీ ఓపీ అవార్డు అంద జేసిందని గుర్తు చేశారు. ధర్మవరం పట్టు చీరలకు మరింత ప్రాచు ర్యం కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత బజార్లు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. 90 శాతం సబ్సిడీపై స్టాండ్ లూమ్స్ అందజేస్తున్నామన్నారు. ధర్మవరంలో చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఆప్కో షో రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు.

**గుడ్ మార్నింగ్ చెప్పడం తప్ప చేసిందేమీ లేదు...**

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ చెప్పడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించా రు. ధర్మవరంలో హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తామంటూ మోసగించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేతలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు తనవంతు కృషి చేశారని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, టీడీపీ ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు చిలకం మధుసూదన్, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిలో

## మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తనిఖీలు

బనగానపల్లె(చైతన్యరథం): బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ప్రభు త్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాల కల్పన, అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటుపై ఆసుపత్రి సిబ్బందితో చర్చించారు. అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలను జాబితాను తన దృష్టికి తీసుకొస్తే త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఆసుపత్రి వార్డుల్లో ప్రత్యేకంగా పర్యటించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

# వైసీపీ నేతల అండతో భూకబ్జా

- కనగానపల్లిలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం
- ప్రలోభాలకు లొంగి రికార్డులు తారుమారు
- 35 సెంట్లు గల్లంతు..రికార్డుల్లో వేరే వ్యక్తి పేరు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): కర్నూలు జిల్లా కల్లూరు మండలం పుసులూరు గ్రామానికి చెందిన అయ్యస్వామి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం లో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తన జేజినాయన అయ్యన్న కొనుగోలు చేసిన 11 ఎకరాల 14 సెంట్ల పట్టా భూమిని తాము దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నాం. గత ప్రభుత్వంలో కొంత మంది వైసీపీ నాయకుల అండదండలతో ఆముదాల చిన్న అయ్య స్వామి అనే వ్యక్తి అక్రమంగా ఒక ఎకరం 40 సెంట్ల భూమికి పాసుబుక్కులు పొంది మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఇటీవలి రీ-సర్వే అనంతరం సదరు వ్యక్తి 47 సెంట్ల భూమిని అక్రమంగా తన ఖాతాలో వేయించుకోవాలని చూస్తూ మమ్మల్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎస్.రాజశేఖర్‌కు అర్జీ ఇచ్చారు.

**అక్రమంగా పాస్‌బుక్ జారీ చేశారు**

సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం రాంపురం గ్రామానికి చెందిన సుజాత గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కనగానపల్లి పొలం పరిధిలోని సర్వే నంబర్ 65లోని 1.98 ఎకరాల భూమి ఉంది. అయితే నీళ్లపాల గోపాల్ భార్య రమాదేవి అనే మహిళకు రెవెన్యూ అధికారులు అక్రమంగా పాస్ పుస్తకం జారీ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రీ-సర్వే పేరుతో తనకు, రమాదేవికి 0.56 సెంట్లు జాయింట్ ఖాతాలో ఉందని చెబుతు న్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమిని మరొకరి పేరుపై నమోదు చేశారు**

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం వేములదీవి గ్రామానికి చెందిన గంగరాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. అగ్రికల్చర్ కంపెనీ లిమిటెడ్ నుంచి సర్వే నంబర్లు 83/బీ (0-03 సెంట్లు), 95/బీ (0-32 1/2 సెంట్లు), 100/బీ2 (0-13 1/2 సెంట్లు) వెరసి 0-49 సెంట్ల భూమిని కొనుగోలు చేశాను. 1999 నుంచి ఈ భూమి తన పూర్తి స్వాధీనంలో ఉంది. అయితే 2022 లో ప్రభుత్వం జారీ చేసిన పట్టాలలో కేవలం 13 1/2 సెంట్లు మాత్రమే తన పేరున నమోదు చేశారు. మిగిలిన 35 1/2 సెంట్ల భూమిని అప్పటి వీఆర్వో, తహశీల్దార్ కలిసి 'వడుగు గుడవల్ల రాజు' పేరుతో పబ్లికేషన్ లిస్టులో చేర్చారు. దీనిపై తాను అప్పుడే అభ్యంతరం తెలిపినప్పటికీ నేటికీ రికార్డులు సరిచేయలేదు. వారి పై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం కొమ్మర గ్రామానికి చెందిన కొల్లూరి నాగమణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తండ్రి మరణానంతరం 5 ఎకరాల భూమిలో వాటా ఇస్తామని అన్నదమ్ములు అంగీకరించి భూమిని రిజిస్ట్రేషన్ చేయ కుండా కాలయాపన చేస్తున్నారని ఫిర్యాదు చేసింది. ఉన్నతాధి కారులు స్పందించి తన అన్నదమ్ములను విచారించి తనకు దక్కాల్సిన న్యాయబద్ధమైన భూమిని ఇప్పించాలని కోరారు.

చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలానికి చెందిన చెంగల్రాయ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబర్ 278/3లోని 1.22 ఎకరాల భూమిలో 9 సెంట్లను ఆర్.కుప్పయ్య ఆక్రమించి సాగు చేసుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఎర్రమరెడ్డిపాళెం గ్రామానికి చెందిన మాలతీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో 0.09 సెంట్ల భూమికి సంబంధించి తన తల్లి పేరిట ప్రభుత్వం జారీ చేసిన ఫారం-11 ఇనామ్ పత్రాలు ఉన్నాయి. పక్కనే ఉన్న భరత్ అనే వ్యక్తి ఫేక్ డాక్యుమెంట్లను సృష్టించి ఇతరులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

కడపకు చెందిన సాంబశివయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. చెన్నూరు సర్వే నెం.125లో తనకు ఎకరా 92 సెంట్ల భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి గతంలో కోర్టు ద్వారా తనకు అనుకూలంగా తీర్పు వచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు 2004లో రిజిస్ట్రేషన్ కూడా పూర్తయింది. ఈ భూమి గతంలో మాజీ సైనికోద్యోగికి కేటాయించింది. ఆ తర్వాత చట్టబద్ధంగా తన వద్దకు చేరింది. ప్రభుత్వం తనకు పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్లు కూడా మంజూరు చేసింది. అయితే 19.09.2021 నుంచి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తన భూమిని 22-ఏలో చేర్చి ఆన్‌లైన్ రికార్డుల్లో మార్పులు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**●విశాఖలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు**



విశాఖపట్నం పశ్చిమ (చైతన్యరథం): విద్యార్థుల ఆరోగ్యం మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించడానికి ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు 89వ వార్డు కొత్తపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను APUFIDC డైరెక్టర్ అంగ ప్రశాంతితో కలిసి అకస్మాత్తుగా సందర్శించి, మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గణబాబు విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం, కూరలు, కోడిగుడ్డు మరియు చిక్కీ యొక్క నాణ్యతను, ఆహారం రుచి మరియు పరిమాణంపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దార్శనికతకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి పోషక విలువలతో కూడిన ఆహారం అందాలని ఆయన ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారు.

**పరిశుభ్రత:** వంట గది, సరుకులు నిల్వ ఉంచే ప్రదేశం మరియు భోజనశాల పరిసరాలను తనిఖీ చేసి, పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని ఆదేశించారు.

**మౌలిక సదుపాయాలు:** పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు మరియు ఇంటర్నెట్ వంటి కనీస వసతులపై ఆరా తీశారు.

**సంక్షేమ పథకాలు:** విద్యార్థులందరికీ 'స్టూడెంట్ కిట్లు' అందాయా లేదా అని మరియు 'తల్లికి వందనం' పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు, వారికి మెరుగైన విద్యా ప్రమాణాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని జిటిడబ్ల్యువిజీహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలను శనివారం నాడు ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు విధానం తదితర విషయాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారి చదువు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే పరీక్షల సమయంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తమ గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను మంచి విధంగా రాయాలని విద్యార్థినులకు సూచిస్తూ ఎమ్మెల్యే వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**●ప్రతి మంగళవారం మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం : ఎమ్మెల్యే గళ్లా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే, వాటిని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. సమిష్టి కృషి ద్వారానే వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమని ఎమ్మెల్యే గళ్లా మాధవి స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గళ్లా మాధవి మీడియాతో మాట్లాడుతూ... ప్రతి మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుందని, మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందటం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే అనేక సమస్యలను పరిష్కరించి మహిళలకు న్యాయం చేయగలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## జీడిమామిడి యూనిట్‌ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

**●వెలుగు అధికారులకు సూచించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



రంపచోడవరం (చైతన్యరథం): మన్యం జిల్లాలో జీడి మామిడి సాగు, పరిశ్రమ గిరిజనులకు ప్రధాన జీవనోపాధి అని, ఇక్కడ సుమారు 67 వేల ఎకరాల్లో తోటలు ఉండగా... ఏటా 12 వేల టన్నుల నాణ్యమైన దిగుబడి వస్తోందని, వనధన్ వికాస్ యోజన ద్వారా ఇక్కడ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటవుతుండటంతో, గిరిజన రైతులకు పండిన పంటలకు మంచి లాభాలు లభిస్తున్నాయని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి వ్యాఖ్యానించారు. జీడిమామిడి పిక్కల యూనిట్‌ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సూచించారు. గంగవరం మండలంలో ఆమె మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీడిమామిడి పిక్కల యూనిట్‌ను పరిశీలించారు. యూనిట్ నిర్వహణ ద్వారా వెలుగు శాఖ అధ్వర్యంలో లాభాలు ఆర్జించాలన్నారు. గత ప్రభుత్వంలో సదరు యూనిట్‌ల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారే తప్పా నేటికీ లెక్కలు లేవన్నారు. ప్రస్తుతం పూర్తి పారదర్శకంగా నిర్వహించి ఆదర్శ ప్రాజెక్టులుగా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. ఇక్కడ జీడిమామిడి పిక్కల ప్యాకేజీలు కూడా నాణ్యతగా ఉండలా చూడాలన్నారు. మార్కెటింగ్ కూడా మంచిగా చేస్తూ ఎలాంటి నష్టాల్లేకుండా చూడాలన్నారు.

**విద్యార్థులతో కలసి భోజనం చేసిన ఎమ్మెల్యే**

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అందించే రాయితీలలో ఎలాంటి కోతలు విధించొద్దని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం మండలం కేంద్రంలో గల ఆశ్రమ బాలికల పాఠశాలలో ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానంపై ఆరా తీసారు. ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి పరీక్షలు ఎలా రాస్తున్నారో విద్యార్థులతో ముచ్చటించారు. మంచిగా చదువుకోవాలని ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలన్నారు. వంటశాలను తనిఖీ చేసి వంటలు సక్రమంగా వండాలన్నారు. నాణ్యతగా ఆహారం అందించాలన్నారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ చిన్ననాటి విద్యార్థి దశను గుర్తుచేసుకున్నారు. పాఠశాల యాజమాన్యం పూర్తి బాధ్యతగా ఉంటూ విద్యా బోధనలోనూ, సౌకర్యాల కల్పనలోనూ ఆదర్శంగా ఉండాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



కొత్తవలస (చైతన్యరథం): ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, తన భర్త టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామ్ ప్రసాద్‌తో కలిసి సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించడమే లక్ష్యంగా 'జల జీవన్ మిషన్' పథకం కింద ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరులో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విన్నపాలపై సీఎం సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలియజేశారు.

## పీఎంఎంఎస్‌వై లబ్ధిదారులకు ఆటోల పంపిణీ



జగ్గంపేట (చైతన్యరథం): మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ఎంతో ఉపయోగపడుతోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. రావులమ్మనగర్‌లోని పార్టీ కార్యాలయంలో పీఎం ఎంఎస్వై పథకం లబ్ధిదారులకు మంగళవారం ఆటోలు పంపిణీ చేశారు. ఈ పథకం ద్వారా వెనకబడిన వర్గాలకు ఆటోలపై 60 శాతం, జనరల్ కేటగిరీకి 40 శాతం ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిడమానూరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని, క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు మస్జిద్ ఏ మినార్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, స్థానిక ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిడమానూరు ముస్లిం సోదరుల చిరకాల వాంఛ అయిన ఈద్గా ఏర్పాటుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గతంలో తాత్కాలికంగా ప్రార్థనలు నిర్వహించుకునే అవకాశం కల్పించినప్పటికీ, పర్మనెంట్ సొల్యూషన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డు భూములు అందుబాటులో ఉన్నప్పటికీ, కోర్టు వివాదాల కారణంగా అభివృద్ధి పనులు చేపట్టలేని పరిస్థితి ఉందని వివరించారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల శుద్ధి ప్రక్రియ 2027 నాటికి పూర్తవుతుందని, ఆ తరువాత దాదాపు 41 ఎకరాల వక్ఫ్ భూమి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆ భూమి లభిస్తే ముస్లిం సోదరులకు ఈద్గా ఏర్పాటు చేయడంతో పాటు విద్యాసంస్థలు, సేవా కార్యక్రమాల కోసం వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం కోర్టు సమస్యల వల్ల ఆలస్యం జరుగుతున్నప్పటికీ, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎమ్మెల్యే హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు రూ.196.55 కోట్లు

●రాజమండ్రి రూరల్ నుంచే మొదలుకానున్న ఇంటింటికి ఉచిత కుళాయి కనెక్షన్లు

●గత ప్రభుత్వం నిర్వాకంతో ఆగిపోయిన జల జీవన మిషన్ చంద్రబాబు కృషితో మంజూరు

●రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అధిగమించి ప్రభుత్వం పనులు చేస్తోంది

●మీడియా సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం రూ.196.55కోట్లు మంజూరు చేసిందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పారు. మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇందులో రూరల్‌లో, రాజానగరంలో పైప్ లైన్ల కోసం రూ.12కోట్లు చొప్పున వెచ్చిస్తారని తెలిపారు. గోదావరి చెంతనే ఉన్నప్పటికీ ధవళేశ్వరం, తొర్రేడు, కాతేరు, కొంతమూరు, తదితర ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉందని, గ్రిడ్ ఇక్కడ పెట్టకుని ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి లేకుండా చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి నిధులు మంజూరు చేసారని గోరంట్ల తెలిపారు. పుష్కరాలు వస్తున్నందున కొవ్వూరు కూడా కలపాలని కోరడంతో కొవ్వూరు చాగల్నాడుకి రూ.95కోట్లు మంజూరు చేసారని ఆయన తెలిపారు. మొత్తం రూ.291కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి ప్రాజెక్ట్ పనులు అవుతాయని తెలిపారు. గ్రిడ్ కంటే ముందు మన పనులు అయ్యే అవకాశం ఉందన్నారు. ఇంటింటికి ఉచిత కుళాయి కనెక్షన్ కూడా రూరల్ నుంచే ప్రారంభం కాబోతోందని గోరంట్ల తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులు చంద్రబాబు కృషి వలన మళ్ళీ మొదలవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి పనులు కూడా చేస్తోందని గోరంట్ల తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**రూ.4 కోట్లకుపైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

ముఖ్యమంత్రి సహాయనిధినుంచి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూరల్ నియోజక వర్గంలో 392మందికి రూ 4కోట్లకు పైగా సీఎంఆర్ ఎఫ్ చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా వందమందికి రావాల్సి ఉందన్నారు. ఇంతభారీగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగిస్తున్న రాష్ట్రం దేశంలో మనదేనని ఆయన తెలిపారు.

**సోలార్‌తో విద్యుత్ భారం తగ్గుతుంది**

ఇంటింటికి సోలార్ పెట్టుకుంటే విద్యుత్ భారం తగ్గుతుందని, అందుకే ఈ పథకాన్ని అందరు సద్వినియోగం చేస్తుకోవాలని ఎమ్మెల్యే గోరంట్ల కోరారు. రానున్న గోదావరి పుష్కరాలకు ఆర్అండ్‌బి, ఇరిగేషన్ పనులు ప్రారంభం అవుతున్నాయని, ఘాట్‌ల విస్తరణ, రోడ్ల అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. పుష్కరాల పేరుతో సౌకర్యాల కల్పన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎలాంటి సంఘటనలకు తావులేకుండా పుష్కరాలు ప్రశాంతంగా జరగడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని, అందరి సలహాలు, సూచనలు తీసుకుని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం అభివృద్ధికి 20 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కాటన్ దొర ఇల్లు, మ్యూజియం ఆధునికరిస్తామని చెప్పారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరిస్తున్నానని, సమాజసేవలో భాగం పంచుకునే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ నాయకత్వంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు

●జీఎంసీ బాలయోగి మున్సిపల్ స్కూల్ నందు ఆకస్మిక తనిఖీ చేసిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఆదేశానుసారం మంగళవారం దాటి సెంటర్ నందు జీఎంసీ బాలయోగి మున్సిపల్ స్కూల్ నందు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఇన్‌ఛార్జ్ కమిషనర్ సత్యనారాయణతో కలిసి అకస్మిక తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని అమలుతీరును పరిశీలించి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం నాణ్యత తెలుసుకుంటూ కొండబాబు విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... విద్యా వ్యవస్థలో సమూల మార్పులు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని ప్రభుత్వ పాఠశాలలో అందించడం జరుగుతుందని, నాణ్యమైన సన్నబియ్యం, కూరగాయలు, గుడ్లు, మరియు చిక్కీలతో కూడిన మెనూతో 1 నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఇది విద్యార్థుల హాజరును పెంచడానికి మరియు డ్రాపౌట్‌లను తగ్గించడానికి సహాయపడుతుందని అన్నారు. విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకుంటూ మధ్యాహ్న భోజనం పథకంలో వారికి అందుతున్న భోజనం యొక్క నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోగా విద్యార్థులను సంతోషాన్ని వ్యక్తం చేశారని, విద్యార్థులకు ప్రతీ విషయం క్షుణ్ణంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధనా పద్ధతులను అనుసరిస్తున్నారని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు కేటీ సుధాకర్, స్థానిక నాయకులు గెద్దం పూర్ణ చంద్రశేఖర్, పాలిక నాని, పెదపూడి కుమార్, మేడిశెట్టి చిన్ని, కోపనాతి నాగు కుమారి, రాళ్లపూడి ప్రకాష్, పాలిక సూర్య, సంఘాని నాగూర్, దబ్బేరు జగదాంబ, తదితరులు పాల్గొన్నారు.

# పంచ సూత్రాలతో వ్యవసాయం పండగ : బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, పంచ సూత్రాలతో వ్యవసాయం పండగలా మారుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం పలివెల సేరిపాలెంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతన్నా మీకోసం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలను మూడు దఫాలుగా రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలియజేశారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాలతో రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. నీటి భద్రత కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పోలవరం వెలిగొండ తదితర ప్రాజెక్టులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అగ్రిటెక్ లో భాగంగా ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు మొదలైనవి సబ్సిడీపై అందిస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులు ఆ అవగాహన పెంచుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, వ్యవసాయధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో రైతులను నిలువునా మోసం చేశారన్నారు. ఏడాదికి రూ.7500 మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లుగా రూ.20 వేలను పీఎం కిసాన్ పథకంతో కలిపి రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరణ నగదు రైతులకు జమ కావడానికి ఆరు నెలల వరకు సమయం పట్టేది అన్నారు. ఇప్పుడు ధాన్యం అమ్మిన వెంటనే 24 గంటల్లో రైతులు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. ఈ విధంగా అన్నదాతల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మద్దతు ధరకు మొక్కజొన్నను కొనుగోలు చేయాలి

●గరిష్టంగా రూ.2400 మద్దతు ధర కల్పిస్తున్నామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వెల్లడి



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామంలో మొక్కజొన్న పంట పొలాలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. మొక్కజొన్న పంటకు మార్కెట్లో కేవలం రూ.1700 ధర మాత్రమే లభిస్తుండగా, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2400గా ఉందని రైతులు వివరించారు. ఈ పరిస్థితుల్లో రైతులకు తీవ్ర నష్టాలు వస్తున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెం నాయుడుతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే... జగ్గయ్యపేట నియోజకవర్గంలో సుమారు 17 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడుతో ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా రైతుల నుంచి ఇదే డిమాండ్ వస్తోందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో DC కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, మంగొల్లు సొసైటీ చైర్మన్ బొల్లం పురుషోత్తం, మాజీ సర్పంచ్ కాకనబోయిన పాండురంగారావు, వడ్డంపూడి అప్పయ్య మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి మన కూటమి ప్రభుత్వం : అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి అన్నదాత ముఖంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. 'రైతన్నా మీకోసం' వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అమలాపురం రూరల్ మండలం, ఇందుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం మన కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ఏడాదికి రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తూ అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు మళ్ళీ మంచి రోజులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రైతులకు అనేక మేలు జరుగుతాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ల పంపిణీ, సాగునీటి సౌకర్యం మరియు కరెంటు బిల్లుల భారం తగ్గించడం వంటి విప్లవాత్మక మార్పులు చంద్రబాబు హయాంలోనే సాధ్యమని స్పష్టం చేశారు.

## కొత్తలూరులో “రైతన్న మీకోసం” కార్యక్రమం

◆ రైతులతో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ముఖాముఖి




శవల్యాపురం (చైతన్యరథం): మండలం కొత్తలూరు గ్రామంలో నిర్వహించిన “రైతన్న మీకోసం” కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న “అన్నదాత సుఖీభవ” పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ఆదుకుంటుందని జీవీ ఆంజనేయులు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీపై జీవీ ఆంజనేయులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో పశు సంవర్ధక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రోగనిర్ధారణ, రోగ నివారణ లేకపోవడం వల్ల పశుసంపద దెబ్బతిన్నదని ఆరోపించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. రైతు అభివృద్ధిని ఓర్చుకోలేని వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు పనికిరారని విమర్శించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో వైసీపీలో వణుకు మొదలైందని పేర్కొన్నారు. ఏదో ఒక అంశాన్ని ఎత్తిచూపి విమర్శలు చేస్తూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుజాతికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు గౌరవార్థం అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాంటి కార్యక్రమంపై కూడా వైసీపీ విమర్శలు చేయడం వారి రాజకీయ దృక్పథానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం ఎన్.చంద్రబాబునాయుడు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమైక్యత, సేవా భావానికి ప్రతీక రంజాన్

◆షాహి మసీదులో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము

◆మైనార్టీ నేతలతో కలిసి ఇఫ్తార్ విందును ప్రారంభించిన ఎమ్మెల్యే



గుడివాడ (చైతన్యరథం): సమైక్యత, సేవా భావానికి ప్రతీక రంజాన్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. గుడివాడలో ఐక్యంగా ముందుకు వచ్చే ముస్లిం సోదరుల అభ్యున్నతికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన అన్నారు. గుడివాడ పట్టణం 17వ వార్డులో ప్రాచీనమైన శాశీ మసీదులో రంజాన్ ప్రార్థనలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము... కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు తమ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే రాము, కూటమి నేతలను సత్కరించగ అనంతరం మత గురువులు చేసిన ప్రార్థనాల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మసీదు ప్రాంగణంలో జరిగిన అభివృద్ధి పనుల ఫోటో ప్రదర్శనను మైనార్టీ నేతలు ఎమ్మెల్యే రాముకు చూపించారు. రంజాన్ ఉపవాస విరమణలో భాగంగా షాహి మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందును మైనార్టీ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం చిన్నారులతో కొద్దిసేపు ఎమ్మెల్యే రాము సరదాగా ముచ్చటించారు. 2వందల ఏళ్ల చరిత్ర కలిగిన షాహి మసీదు అభివృద్ధికి నిధులు మంజూరు చేయడమే కాకుండా అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యే రాముకు కమిటీ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు చేసే ఉపవాస దీక్షలు వారి భక్తి భావానికి నిదర్శనమన్నారు. గుడివాడలో పురాతనమైన షాహి మసీదులో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ ఆధ్వర్యంలో మసీదు ప్రాంగణంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం అభినందనీయమన్నారు. పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వం, సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు అని పేర్కొన్న ఎమ్మెల్యే రాము సమాజంలోని వివిధ వర్గాల వారు కలసి ఈ ఇఫ్తార్ విందులో పాల్గొనడం, ఐక్యతను చాటి చెప్పే సంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో ఆరోగ్య కేంద్రాలు... అందుబాటులో వైద్యం



మైలవరం (చైతన్యరథం): పల్లెల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణంతో వైద్యసేవలు అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రధాన లక్ష్యమన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.9.35 కోట్లతో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది : తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో నిర్వహించిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా మాట్లాడారు. గత సంవత్సరం కాలంలోనే నందిగామ పట్టణంలో సుమారు 114 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా టీడీపీ కౌన్సిల్ కొనసాగి ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమయ్యేదని ఆమె అభిప్రాయపడ్డారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, 2025 ఫిబ్రవరి నుండి 2026 ఫిబ్రవరి వరకు అన్ని వార్డుల్లో చేతి పంపులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా నాలుగు వార్డులకు కొత్త పైప్‌లైన్లు వేసి నీటి సరఫరా మెరుగుపరిచామని చెప్పారు. భవిష్యత్తులో 24 గంటల పాటు నిరంతర నీటి సరఫరా అందించేందుకు నూతన పైప్‌లైన్ ప్రాజెక్టును త్వరలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. సీఆర్డీఏ, జనరల్ ఫండ్ ద్వారా సుమారు 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్‌ను పునరుద్ధరించామని గుర్తుచేశారు. పదవులు ముగిసినా కౌన్సిలర్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆమె పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మళ్లీ కూటమి కౌన్సిల్ బోర్డు ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు త్వరలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ క్లినిక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నందిగామ పట్టణ జనాభా యాభై వేల దాటిన నేపథ్యంలో, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం అదనంగా ఐదు కోట్లు కేటాయించాలని మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు

●అవనిగడ్డలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మండలి ప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని జిల్లా పరిషత్ హైస్కూలును ఎమ్మెల్యే సందర్శించారు. హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన పులిహోర, చెట్నీ, ఉడికించిన కోడిగుడ్డు పరిశీలించారు. మెనూ అమలు, నాణ్యత పరిశీలించారు. ఆహారం నాణ్యత ఎలా ఉంటోంది? అని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రశ్నించగా వారు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరతాన్నధాత్రిగా ఖ్యాతి పొందిన డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, రుచికరమైన పదార్థాలతో వడ్డిస్తున్నట్లు తెలిపారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయటం ద్వారా విద్యార్థులకు పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చియ్య, హెచ్‌ఎం మత్తి నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం : ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించడం కోసం పెడన రూరల్ మండలం పరిధిలో “రైతన్న మీ కోసం“ కార్యక్రమాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, స్థానిక అధికారులు కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు వివిధ అంశాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సూచన మేరకు మనుబోలు మండలం గురివిందపూడి ఉన్నత పాఠశాలను సందర్శించిన నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో చిన్నారులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేసిన సోమిరెడ్డి... మధ్యాహ్న భోజనం పథకం గురించి చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యంతో వడ్డిస్తున్న అన్నం, పులిహోర తదితర ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేసిన చిన్నారులు... ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయిన ఈ స్కూలుకు అదనపు గదులతో పాటు క్రీడా మైదానం, ప్రహరీ వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా సోమిరెడ్డి హామీ ఇచ్చారు. పాఠశాలకు అవసరమైన స్థలం ఇస్తే, స్కూలుకు దాతల పేరు పెడతామని, ఎవరైనా పెద్దమనస్సు చేసుకుని భూమి ఇవ్వాలని కోరారు. అందరూ బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆకాంక్షించారు.

## యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎం.ఎం కొండయ్య

చీరాల (చైతన్యరథం): ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ మేళాలో మొత్తం 21 కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో నియామకాలకు అవకాశాలు అందించాయి. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 700 మందికి పైగా నిరుద్యోగ యువతి, యువకులు ఇంటర్వ్యూలకు హాజరై భారీగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ... యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే గతంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 1800 మందికి నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగాలు సాధించారని ఎమ్మెల్యే కొండయ్య వెల్లడించారు.

## ఒంగోలు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం

**● ఒక్కరోజే రూ.18 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం : ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు నగర అభివృద్ధికి మరొక మైలురాయిగా ఈరోజు ఉదయం పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలిసి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఘనంగా ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు నిర్వహించారు. ఒక్కరోజులో భారీ స్థాయిలో అభివృద్ధి పనులను ప్రారంభించడం ఒంగోలు చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది. 8వ డివిజన్ తూర్పు క్రిస్టియన్ పాలెంలో రూ.13 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ ప్రారంభోత్సవం. 7వ డివిజన్ కమ్మపాలెం ప్రాంతంలో మెయిన్ రోడ్డు నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, స్మశాన వాటిక అభివృద్ధి పనులకు రూ.8.68 కోట్లతో శంకుస్థాపన. 48వ డివిజన్ డిబ్బల రోడ్డులో రూ.25 లక్షలతో నిర్మించిన డీజే పార్క్ ప్రారంభోత్సవం. 49వ డివిజన్ సాగర్ లాడ్జి నుండి CMR షాపింగ్ మాల్ మీదగా పోతురాజు కాలువ వరకు రూ.1.90 కోట్లతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన. 50వ డివిజన్ ఫుడ్ కాంప్లెక్స్ వద్ద రూ.1.31 కోట్లతో నిర్మించిన సీసీ డ్రైన్ ప్రారంభోత్సవం. 32వ డివిజన్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద రూ.4.50 కోట్లతో స్మార్ట్ స్ట్రీట్ నిర్మాణానికి శంకుస్థాపన. 26వ డివిజన్ కోర్ట్ సెంటర్ వద్ద రోడ్డు విస్తరణ కోసం రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం. 24వ డివిజన్ బండ్లమిట్ట సెంటర్ వద్ద రూ.7.50 లక్షలతో నిర్మించిన నంది విగ్రహం ప్రారంభోత్సవం చేశారు. ఒంగోలు నగరంలో మొత్తం రూ.18 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ఒకేరోజు ప్రారంభించడం మరియు శంకుస్థాపన చేయడం గర్వకారణం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ఒంగోలు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మా ప్రధాన లక్ష్యం. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు కట్టుబడి ఉన్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరరావు, AMC వెంకట్రావు, నగర అధ్యక్షులు బండారు మదన్, గౌరవ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడం మా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కన్నా

**● సత్తెనపల్లి నియోజకవర్గం ఇరుకుపాలెంలో రైతన్న మీకోసం ఇంటింటి ప్రచారం**



సత్తెనపల్లి (చైతన్యరథం): ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం గ్రామం నందు అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ డ్రైన్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల జమ విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... రానున్న ఐదు ఏళ్లలో రైతును రాజు చేసేందుకు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలకు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు ఉంటుందని, దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేడు రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. సాగుకి అవసరమైన అన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, ఎన్నికల్లో రైతులకు హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ నిధులను విడతలు వారిగా అందిస్తున్నామన్నారు. పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ.6వేలు అందిస్తుంటే.. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం రూ.14వేలు కలిపి మొత్తం ఏడాదికి రూ.20,000 ఇచ్చి రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు. రైతులకు సరిపడ ఎరువులను సబ్సిడీ ధరలపై ఎలాంటి అవాంతరాలు లేకుండా అందిస్తున్నామని, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి ఎరువులు కొరత లేకుండా చేస్తున్నామని, రాయితీలపై వ్యవసాయ పరికరాలు ఇచ్చి.. సాగు రంగంలో సాంకేతిక జోడిస్తున్నామని అన్నారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పనులను పరుగులు పెట్టించి.. వాటిని జాతికి అంకితం చేయడమే మా ప్రభుత్వ ధ్యేయమని, గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు కల్లంలో ధాన్యం అమ్మగానే 24 గంటల్లో నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. నాడు వైసీపీ ప్రభుత్వం రైతులను నిండా ముంచేసిందని, రైతు భరోసా పేరుతో దగా చేసిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీత లాంటి పవిత్ర గ్రంథంతో పోల్చిన జగన్, వాటిలోని ఒక్క హామీ కూడా నెరవేర్చకపోయినా 99% నెరవేర్చినట్టు చెప్పడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆరా

**●విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచన**



కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని కందుకూరు మండలం, మాచవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలు నిశితంగా పరిశీలించారు. మినరల్ వాటర్ ప్లాంట్ సామర్థ్యం, మెను అమలు, బియ్యం ఇతర స్టాక్ వివరాలను గమనించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు జరుగుతుందా? లేదా అనే విషయంపై ఆరా తీశారు. రుచి మరియు నాణ్యత ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలు బాగా రాస్తున్నారా అని అడుగుతూ... వారికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... మధ్యాహ్న భోజనం మెనూ సక్రమంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని, అలాగే స్కూల్ భవనం స్లాబ్ అక్కడక్కడా దెబ్బతిని ఉండడాన్ని తాను గమనించానని, మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

**● పలువురి నుంచి అర్జీలు స్వీకరించిన ప్రజాప్రతినిధి**



మార్కాపురం (చైతన్యరథం): ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు. అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అనారోగ్యరీత్యా బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ నిధి ద్వారా కొంత మందికి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని “ప్రజల వద్దకే పాలన” అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో Grievance Redressal కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులతో పాల్గొని ఎమ్మెల్యేకి అర్జీలు అందించారు.

## దర్శి ‘రైతన్న మీకోసం” కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): దర్శి మండలం, శామంతపూడి గ్రామంలో నిర్వహించిన “రైతన్న మీకోసం” కార్యక్రమానికి మంగళవారం సాయంత్రం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, వ్యవసాయ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న “అన్నదాత సుఖీభవ” పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ఆదుకుంటుందని లక్ష్మీ తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీపై గొట్టిపాటి లక్ష్మీ మండిపడ్డారు. వైసీపీ పాలనలో పశుసంవర్ధక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రోగనిర్ధారణ, రోగ నివారణ లేకపోవడం వల్ల పశుసంపద దెబ్బతిందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**● గత భారీ వర్షాలకు తెగిన చెరువు.. మరమ్మతులు చేస్తామని అప్పట్లో హామీ**

**●86 లక్షలతో రెడ్డివారి కుంట చెరువు మరమ్మతులకు భూమి పూజ**

**●రైతన్న.. మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరోసారి ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు తెగిపోయింది. అప్పట్లో భారీగా నష్టం వాటిల్లింది. జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే సునీత చెరువును పరిశీలించారు. చెరువుకు మరమ్మతులు చేయించి.. శాశ్వత పరిష్కారం చూపిస్తామని గ్రామస్థులకు, రైతులకు ఆ రోజు హామీ ఇచ్చారు. చెరువు మరమ్మతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని పలుసార్లు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరైంది. ఇందుకు సంబంధించిన పనులను మంగళవారం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నెట్టెం వెంకటేష్, వేపకుంట సుధాకర్, కన్వీనర్ పోతలయ్య ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, ఈఈ సురేంద్ర నాథ్ రెడ్డి, డిఈ దేవదాసు, ఏఈఈలు మురళి, రమేష్ తదితరలు పాల్గొన్నారు. పనులు ప్రారంభం అనంతరం చెరువును పరిశీలించి.. స్థానిక రైతులతో మాట్లాడారు. ఈపనులు వచ్చే ఆగష్టులోపు పూర్తి చేయాల్సి ఉందని.. వర్షాకాలం లోపు పూర్తి చేస్తే నీరు నిల్వ ఉండేందుకు అవకాశం ఉంటుందని సూచించగా వచ్చే రెండు నెలల్లోనే మరమ్మతులు పూర్తి చేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ తెలియజేశారు. మరమ్మతు పనులకు ఎక్కడా ఆటంకాలు ఉండకూదని.. వేగంగా సాగేలా చూడాలని స్థానికులకు సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం చెరువు మరమ్మతు పనులు ప్రారంభం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**పంచసూత్రాల గురించి ప్రతి రైతు తెలుసుకోవాలి**

పంచ సూత్రాల అమలుతోనే రాష్ట్రంలో వ్యవసాయానికి కొత్త ఊపిరి వస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆమె కనగానపల్లి మండల కేంద్రంలో పర్యటించారు. రైతులతో గ్రామంలో తిరుగుతూ వ్యవసాయానికి సంబంధించిన అవగాహన కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అలాగే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. స్థానికంగా ఉన్న ఎరువుల దుకాణాన్ని కూడా ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మూడు విడతల్లో జమ చేశారన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపట్టారని వివరించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె



పుట్టపర్తి (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం సుబ్బరాయన పల్లి గ్రామంలోని మినీ అంగన్వాడీ సెంటర్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని ఎమ్మెల్యే రుచి చూశారు. విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించి మంచి విద్యను అందించాలని అంగన్వాడీ విజయ్ కుమారికి సింధూరరెడ్డి సూచించారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



శింగనమల (చైతన్యరథం): రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వ్యాఖ్యానించారు. మంగళవారం శింగనమల మండలం పెద్దమట్ల గొంది గ్రామంలో రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం" రైతన్న..మీకోసం"అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. అన్నదాతల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాల్లో మూడు విడతలుగా ప్రభుత్వం నగదు జమ చేసిందన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

**● బనగానపల్లె కొత్తపేట జడ్పీ హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

**● మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆరా**



బనగానపల్లె (చైతన్యరథం): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఇల్లూరు కొత్తపేట జడ్పీ హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. స్టాక్ రూం, రికార్డులను పరిశీలించిన ఆయన... విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న ల్యాబ్‌ను పరిశీలించి మిగిలినపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం కోసం వంట షెడ్ ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంత్రి దృష్టికి తీసుకురాగా... తన సొంత నిధులతో వంట షెడ్ ఏర్పాటు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు అంశం మంత్రి దృష్టికి రాగా.. త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం ఇల్లూరు కొత్తపేటలో సచివాలయంను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి... ఈ సందర్భంగా సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారుల అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించిన ఆయన... సచివాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఇంటింటికి రైతున్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల



డోన్ (చైతన్యరథం): బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాల గురించి ఈ సందర్భంగా వివరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, ముఖ్యంగా పంచసూత్రాలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల ప్రయోజనాలను ఎమ్మెల్యే రైతులకు వివరించారు. అదనంగా రాయితీపై విత్తనాల పంపిణీ, ఎరువులు, పురుగుమందుల సరఫరా విధానాలపై సమగ్ర సమాచారం అందించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## జల ప్రదాతకు కాలవ కృతజ్ఞతలు : మంత్రి కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం / అమరావతి (చైతన్యరథం): రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, రాయదుర్గం నియోజకవర్గానికి జల్ జీవన్ మిషన్ వర్తింపజేస్తూ రూ.390కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో మంగళవారం సాయంత్రం ఆయనను కలుసుకొని రాయదుర్గం నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం. చూపుతున్న ప్రేమ, అభిమానం, ఆప్యాయతలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ వర్తింపజేసిన ఎనిమిది నియోజకవర్గాల్లో వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గాన్ని చేర్చడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. ఈ పథకంతో నియోజకవర్గ వ్యాప్తంగా 153 గ్రామాల పరిధిలోని 55,726 కుటుంబాలకు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు. 2058 వరకు మూడు దశాబ్దాల పాటు నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తాగునీటి సమస్య ఎదురు కాకూడదన్న పెద్ద మనసుతో ఈ పథకాన్ని మంజూరు చేశారని ఆనందం వ్యక్తపరిచారు. ఇంటింటికీ మంచినీరు అందించే మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రూ.986కోట్ల విలువైన జీడిపల్లి -భైరవాణితిప్ప ప్రాజెక్టు పనులను పునఃప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వడంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు అవుతుందన్నారు. బలహీనంగా ఉన్న హెచ్ ఎల్ సి ఆధునీకరణ కోసం గత ఏడాది రూ.32 కోట్లు మంజూరు చేయడం ద్వారా సకాలంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించగలిగామని పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంత ఆడబిడ్డల విద్య పట్ల సీఎం. చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మవరంలో చేనేత క్లస్టర్‌తో పెనుమార్పులు : పరిటాల శ్రీరాం



ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరంలో ఏర్పాటు కాబోతున్న చేనేత క్లస్టర్‌తో పెనుమార్పులు చూడబోతున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం-బత్తలపల్లి రహదారిలో ఉన్న సీ.ఎన్.బి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, జనసేన నేత మధుసూదన్ రెడ్డి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ కమిషనర్ రేఖారాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, వందలాది మంత్రి చేనేత కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ రంగంలో అయినా కొత్తదనం, టెక్నాలజీని అందిపుచ్చుకోకపోతే వెనుకబడుతారన్నారు. చేనేత రంగంలో కూడా టెక్నాలజీ బాగా వచ్చిందని.. అయితే అందరికీ చేరలేదన్నారు. మంత్రి సత్యకుమార్ చొరవతో ధర్మవరంకి చేనేత క్లస్టర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ చేనేత క్లస్టర్ అన్నది మగ్గం నేసే వారికి మాత్రమే కాదని.. పట్టుపురుగుల నుంచి పోగులు తీసే దగ్గర నుంచి చీరను విక్రయించే వరకు అందరికీ ఉపయోగపడుతుందన్నారు కొత్తగా కంప్యూటర్ రంగంపై అవగాహన ఉన్న వారికి కూడా ఇక్కడ ఉపాధి దొరుకుతుందన్నారు. అందుకే ఇక్కడ ప్రతి ఒక్కరూ శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మవరం అంటే గతంలో హోల్ సేల్ వ్యాపారం మాత్రమే అని అనే వారని.. కానీ ఇప్పుడు రిటైల్‌గా కూడా వ్యాపారం పుంజుకుందన్నారు. జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా శుభకార్యాల కోసం చీరలు కొనేందుకు వస్తున్నారన్నారు. ఇది మంచి పరిణామం అన్నారు.



## "తాజ" ఆధ్వర్యంలో
# ఆలయ నిర్మాణానికి నిధుల సేకరణ

జాక్సన్ విల్లే: అమెరికాలోని జాక్సన్‌విల్లే ప్రాంత తెలుగు సంఘం (టీఏజేఏ) మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. స్థానిక ఆలయ నిర్మాణానికి నిధులు సేకరించే లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టులో 'తాజ' బృందం అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు కమ్యూనిటీ భారీస్థాయిలో నిధులను సేకరించి తమ దాతృత్వాన్ని చాటుకుంది. ఈ విజయంపై 'తాజ' (2026-27) బృందం ప్రతినిధి సాయి విశ్వనాథ స్పందిస్తూ ఇది కేవలం టీమ్ కృషే కాకుండా కమ్యూనిటీలోని మహిళలు చూపిన అంకితభావం, ఆపరేషన్స్ టీమ్ సమన్వయం వల్లే సాధ్యమైందని కొనియాడారు. సంఖ్యల కంటే కూడా పనిలో ఆనందాన్ని వెతుక్కుంటూ ముందుకు సాగామని, ఫలితంగా మళ్లీ తామే అగ్రస్థానంలో నిలిచామని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 'తాజ' కమిటీలో సభ్యులు కాకపోయినా ఎంతోమంది తెలుగువారు ఈ కార్యక్రమానికి వెన్నెముకగా నిలిచారని, వారి కుటుంబసభ్యుల మద్దతు మరువలేనిదని సాయి పేర్కొన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి ఇది తాము చేపట్టిన మొదటి భారీ కార్యక్రమమని, దీనిని ఘన విజయంతో ప్రారంభించడం తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఏడాది పొడవునా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.



# గుజరాత్ పోర్టుకు రెండో ఎల్పీజీ నౌక

ఎల్పీజీ చమురు కలిగిన రెండో నౌక మంగళవారం గుజరాత్ పోర్టుకు చేరుకుంది. ఎంటీ నందాదేవి అనే పేరు గల నౌక ఎల్‌పీజీతో మంగళవారం గుజరాత్‌లోని వాడినార్ పోర్టుకు చేరుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నౌక హర్మ్యూజ్ జలసంధి నుంచి ఇక్కడికి రావడం విశేషం. ఇరాన్ యుద్ధం ప్రారంభమయ్యాక ఈ జలసంధి నుంచి ఇండియా చేరుకున్న రెండో నౌక ఇది. ఈ నౌకలో దాదాపు 46,500 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది.






# కువైట్ ఎన్ఆర్ఐ టీడీపీ ఇఫ్తార్ విందు

కువైట్: కువైట్ సాల్మియ ప్రాంతంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు ముస్తాక్ ఖాన్, యువనాయకులు ఓలేటి రెడ్డయ్య చౌదరి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసాంధ్రులు, వివిధ మతాలకు చెందిన ప్రముఖులు, సామాజిక సేవకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. సోదరభావం, మత సామరస్యం ప్రతిబింబించే విధంగా ఇఫ్తార్ విందు ఆత్మీయంగా సాగింది.

**ఉర్దూ అకాడమీ చైర్మన్ సందేశం**

కార్యక్రమం ప్రారంభంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూఖ్ షుబ్లి ఫోన్ ద్వారా మాట్లాడుతూ మీతో కలిసి ఇఫ్తార్ వేడుకలు చేసుకోవాల్సినా ప్రస్తుత పరిస్థితుల్లో రాలేకపోయినదుకు విచారం వ్యక్తం చేశారు. రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపవాసం ద్వారా మనస్సును పవిత్రంగా ఉంచుకోవడం, సహనం, దాతృత్వం, సేవాభావం పెంపొందించు కోవడం వంటి విలువలను ఈ పవిత్ర మాసం మనకు నేర్పుతుందని పేర్కొన్నారు.

**ఐక్యతకు నిదర్శనం**

ఎన్ఆర్ఐ టీడీపీ మైనార్టీ నాయకులు ముస్తాక్‌ఖాన్ మాట్లాడుతూ 2008 నుంచి

## వెల్లివిరిసిన మత సామరస్యం

ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో విదేశాల్లో ఉన్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలు, మత సామరస్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ఎప్పటికప్పుడు తెలుగు




ప్రజలను ఒక వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను పెంపొందించడం అభినందనీయమని కొనియాడారు. పాల్గొన్న నాయకులు, సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ మొహమ్మద్ హనీఫ్, అల్ ఇండియా యూత్ కమిటీ కన్వీనర్ షాహజాద్, ఫర్వానియా కన్వీనర్ రమేష్ కొల్లపనేని, కో కన్వీనర్ రవి మలిశెట్టి, హవల్లి కన్వీనర్ ఓలేటి రెడ్డయ్య చౌదరి, అస్మా గవర్నరేట్ నాయకులు, సీనియర్ టీడీపీ నాయకులు దివాకర్ ఓలేటి, జహ్రా నుంచి కృష్ణచైతన్య, వెంకట బుజ్జి, ప్రముఖ ఉర్దూ కవి, మౌలానా అబ్దుల్ కలామ్ అవార్డు గ్రహీత సయ్యద్ నాజర్ సహాబ్, మైనార్టీ నాయకులు కరీం భాయ్, చాన్ బాషా, ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షుడు చుండు బాలరెడ్డయ్య, గల్ఫ్ ముదిరాజ్ సంఘం కోడి ఆదినారాయణ, నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నాగేష్, సుగవాసి యువసేన అధ్యక్షుడు రెడ్డి శేఖర్, పరిటాల ట్రస్ట్ అధ్యక్షుడు నరసింహ, కువైట్ ఆంధ్ర న్యూస్ ఎండీ, టీడీపీ నాయకులు షేక్ బాషా, జనసేన కువైట్ నాయకులు.. ఉపాధ్యక్షుడు గంటా రమేష్, వారి కార్యవర్గం, మహిళా నాయకురాలు సరోజ, దేవిచౌదరి పాల్గొన్నారు. వెంకట్ కోడూరి ఈ కార్యక్రమానికి తమ సంఘీభావం తెలిపారు.





## అమెరికా తెలుగు సంఘాల ఆధ్వర్యంలో
# ఉగాది వేడుకలకు సిద్ధం




## శాన్ డియాగోలో
### "ఉగాది ఉల్లాసం" వేడుకలు

శాన్ డియాగో: అమెరికాలోని ప్రముఖ తెలుగు సంస్థ 'శాన్ డియాగో తెలుగు అసోసియేషన్' (ఎస్‌ఏఎన్‌టీఏ) ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలను పురస్కరించుకుని 'ఉగాది ఉల్లాసం 2026' కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. 1994లో స్థాపించిన ఈ సంస్థ, ప్రవాస తెలుగు వారందరినీ ఒకేచోట చేర్చి మన సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా ఈ వేడుకను ప్లాన్ చేసింది. ఈ వేడుకలు మే 3, 2026 (ఆదివారం) నాడు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాలు (వేదిక, సమయం) త్వరలోనే వెల్లడిస్తామని నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయబద్ధమైన అలంకరణలు, ఉగాది పచ్చడి, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఈ ఉత్సవం కన్నుల పండువగా సాగనుంది.

## హెచ్‌టీఏ ఆధ్వర్యంలో
### పరాభవ నామ సంవత్సర వేడుకలు

పెన్సిల్వేనియా: పెన్సిల్వేనియాలోని హేరిస్‌బర్గ్ తెలుగు సంఘం (హెచ్‌టీఏ) ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ప్రవాస భారతీయులను ఒకే వేదికపైకి తెచ్చేందుకు ఈ వేడుకను ఏర్పాటు చేశారు. ఈ ఉగాది సంబరాలు ఏప్రిల్ 11, 2026 శనివారం మధ్యాహ్నం 2:00 గంటల నుంచి ప్రారంభమవుతాయి. మెకానిక్స్‌బర్గ్‌లోని మౌంటైన్ వ్యూ మిడిల్ స్కూల్ ఈ వేడుకకు వేదిక కానుంది. హెచ్‌టీఏ సభ్యులకు ఈ వేడుకల్లో ప్రవేశం ఉచితం. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను అసోసియేషన్ ప్రెసిడెంట్ మునికుమార్ గిల్లా (248-495-5858), జనరల్ సెక్రటరీ సంతోష్ మిట్టపల్లి (248-262-6066), ఎంటర్‌టైన్‌మెంట్ కోఆర్డినేటర్ మన్మోహన్‌రావు లక్కరాజు (732-762-6374) పర్యవేక్షిస్తున్నారు.

## మిల్సిటాస్‌లో వేడుకలకు ఏర్పాట్లు

మిల్సిటాస్: అమెరికాలోని ప్రముఖ తెలుగు సంఘం 'బే ఏరియా తెలుగు అసోసియేషన్' (బీఏటీఏ) ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. వినోదం కలగలిసిన భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంబరాలు మార్చి 21న శనివారం ఉదయం 8:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు మిల్పిటాస్‌లోని ఇండియా కమ్యూనిటీ సెంటర్ వేదికగా జరగనున్నాయి. 400 మందికి పైగా చిన్నారులు, యువత పాల్గొనే 25వ వార్షిక టాలెంట్ షో ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 'ఛలో 90స్' పేరుతో నోస్టాల్జిక్ డాన్స్ హిట్స్, 'రన్ రాజా రన్' థ్రిల్లింగ్ సర్వైవల్ షో, 'ముక్కాలా ముక్కాబ్లా' బీట్స్, 'ఆనంద భైరవి' క్లాసికల్ డాన్స్ ప్రదర్శనలు అలరిం చనున్నాయి. టాలీవుడ్ ప్రముఖ గాయని అంజనా సౌమ్య లైవ్ మ్యూజికల్ పర్ఫార్మెన్స్ ప్రేక్షకులను ఉర్రూతలూగించనుంది.





## టీయూటీఏ ఆధ్వర్యంలో
### ఉగాది వేడుకలు

నార్త్ కరోలినా: అమెరికాలోని నార్త్ కరోలినాలో ఉన్న 'ట్రయాంగిల్ యునైటెడ్ తెలుగు అసోసియేషన్' (టీయూటీఏ) ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. స్థానిక తెలుగు కమ్యూనిటీని ఏకం చేస్తూ ప్రతిఏటా నిర్వహించే ఈ ఉత్సవానికి ఈసారి సర్వం సిద్ధమైంది. ఈ ఉగాది సంబరాలు మార్చి 28న శనివారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమవుతాయి. అపెక్స్‌లోని అపెక్స్ నేచర్ పార్క్, 2600 Evans Rd, NC 27502) ఈ వేడుకకు వేదిక కానుంది. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించనున్న ఈ వేడుకలో పంచాంగ శ్రవణం, అలరించే సాంస్కృతిక ప్రదర్శనలు, నోరూరించే వంటలు (Brunch) ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఖన్నా అండ్ సన్స్ జ్యువెలర్స్ ఈ వేడుకకు గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు.

## కాబూల్ ఆసుపత్రిపై పాక్ దాడి హేయం..

# తీవ్రంగా ఖండించిన భారత్





న్యూఢిల్లీ: అఫ్గానిస్థాన్‌లోని కాబూల్ ఆసుపత్రిపై మార్చి 16వ తేదీ రాత్రి పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో మృతుల సంఖ్య 400కు చేరింది. ఇది అత్యంత అమానుష ఘటన అంటూ పాక్ దుశ్చర్యను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్య అని మండిపడింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ మంగళవారంనాడు ఒక ప్రకటన విడుదల చేసింది. 'పాకిస్థాన్ జరిపిన వాయుదాడిని భారత్ నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది. ఇది పిరికిపంద చర్య. దుర్మార్గమైన హింసాత్మక చర్య. పెద్ద సంఖ్యలో పౌరులు మరణించారు. ఈ మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ఇది అఫ్గాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఇలాంటి చర్యల వల్ల ప్రాంతీయ అస్థిరతకు ముప్పు వాటిల్లుతుంది. దేశ అంతర్గత వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు సరిహద్దుకు ఆవల దాడులకు దిగడం పాకిస్థాన్ బాధ్యతారాహిత్యాన్ని, నిర్లక్ష్యాన్ని చాటుతుంది' అని విదేశాంగ శాఖ తెలిపారు.

పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడులకు పాల్పడటం మరింత దారుణమని, నమ్మకాలు, చట్టాలు, నైతికత లేకుండా ఆసుపత్రులు, పేషెంట్లపై దాడి చేశారని విమర్శించింది. ఇలాంటి దాడులకు పాల్పడేవారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని భారత్ సూచించింది. మృతులు, వారి కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలియజేస్తున్నామని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని పేర్కొంది. ఈ విషాద సమయంలో అఫ్గాన్ ప్రజలకు సంఘీభావం తెలియజేస్తున్నామని, అఫ్గాన్ సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ ప్రకటించింది.





## కాలమే సమాధానం

చెన్నై: తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ గతంలో చేసిన రాజకీయ ప్రయత్నాలను డీఎంకే అడ్డుకుందని, ఆయనను బెదిరించిందని నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ జనరల్ సెక్రటరీ ఆదవ్ అర్జున ఈనెల 12న చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై రజనీ కాంత్ తాజాగా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. 'అవన్నీ అసత్య ఆరోపణలే' అంటూ టీవీకే నేత వ్యాఖ్యలను ఖండించారు. నాకు మద్దతుగా నిలిచిన తమిళనాడు విపక్ష నేత ఎడప్పాడి కె.పళని స్వామి, బీజేపీ అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, కేంద్ర మంత్రి ఎల్.మురుగన్, తమిళనాడు మంత్రి రఘుపతి, టీ తిరుమావలన్, ఎస్‌పీ వేలుమణి, నా మిత్రుడు అన్నామలై, అర్జున్‌మూర్తి, అన్బుమణి రామదాస్, జీకే వాసన్, జాన్ పాండియన్, పుగళేంది తదితర రాజకీయ నాయకులకు కృతజ్ఞతలు. అమీర్, జీ ధనరాజన్, నక్కీరన్ గోపాలన్, రంగరాజ్ పాండ్యా, మీడియా మిత్రులు, నా అభిమాన దేవుళ్లకు కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. కాలం సరైన సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తుంది అని ఆ పోస్ట్‌లో ఆయన పేర్కొన్నారు.

## మోదీని కలిసిన బీజేపీ మాజీ ఎంపీ వరుణ్ గాంధీ

### - మళ్లీ యాక్టివ్ రాజకీయాల్లో పాల్గొనే అవకాశం



న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌తో సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలను ప్రకటించడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ మాజీ ఎంపీ వరుణ్‌గాంధీ తన భార్య, కుమార్తెతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మంగళవారం కలుసుకున్నారు. ఆయన ఆశీస్సులు, మారదర్శకత్వాన్ని కోరుకున్నారు. ప్రధానిని కలిసిన ఫోటోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. తమ మధ్య అర్థవంతమైన భేటీ జరిగిందని, భరోసా కలిగించే చక్కటి అనుభవం తనకు కలిగిందని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం అందుకునేందుకు మోదీని కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ఒక తండ్రి సమక్షంలో ఉన్నంత భరోసా తనకు కలిగిందని, ఈ దేశానికి, ప్రజలకు నిజమైన పరిరక్షకులుగా ప్రధాని నిలుస్తున్నారనే నమ్మకం మరింత బలపడిందని ఆ ట్వీట్‌లో తెలిపారు.

**బీజేపీతో కొద్దికాలంగా బలహీనపడిన సంబంధాలు**

మూడుసార్లు ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీకి, బీజేపీకి మధ్య సంబంధాలు కొద్దికాలంగా బలహీనపడ్డాయి. 2009 నుంచి 2019 వరకూ ఆయన యూపీలోని పిలిభిత్ నియోజక వర్గానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీ నిరాకరించింది. ఆ సీటును జితిన్ ప్రసాదకు ఇవ్వడం, ఆయన గెలవడంతో కేంద్ర మంత్రి కావడం జరిగింది. వరుణ్ గాంధీ తల్లి, బీజేపీ సీనియర్ నేత మేనకా గాంధీకి సుల్తాన్‌పూర్ నుంచి బీజేపీ టిక్కెట్ ఇచ్చినప్పటికీ ఆమె ఓటమి పాలయ్యారు. కీలకమైన సంస్థాగత పదవుల నుంచి కూడా ఆమెను తొలగించడంతో బీజేపీకి, గాంధీ కుటుంబానికి మధ్య మరింత దూరం పెరిగింది. రైతుల అంశాలు, యువతకు సంబంధించిన అంశాలతో సహా పలు అంశాలపై వరుణ్ గాంధీ ప్రభుత్వ విధానాలను విమర్శించిన సందర్భాలు కూడా చోటుచేసుకున్నాయి.

**తిరిగి రాజకీయాల్లోకి..**

వరుణ్‌గాంధీ తాజాగా ప్రధానిని కలుసుకోవడం, ఆయన మార్గదర్శకత్వాన్ని కోరుకోరడం, ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించడం కీలక పరిణామంగా చెబుతున్నారు. తిరిగి పార్టీలో చురుకుగా పనిచేసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సంస్థాగత మార్పులు జరుగుతుండటం, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండటంతో మోదీని వరుణ్‌గాంధీ కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో బీజేపీలో వరుణ్‌గాంధీ కీలక పాత్ర పోషించారు. జనరల్ సెక్రటరీగా, పశ్చిమబెంగాల్ ఇన్‌చార్జిగా కూడా పనిచేశారు.

## తపాలాశాఖలో బుక్ నౌ-పే లేటర్

◆ కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్




ఢిల్లీ: భారతీయ తపాలా శాఖ వినియోగదారుల కోసం కేంద్రం కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. గ్యారంటీడ్ నెక్స్ట్ డే డెలివరీ సేవల్ని కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ విప్లవాత్మకమైన మార్పుతో ఇకపై ఉత్తరాలు, పత్రాల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సిన అవసరం ఉండదు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 'బుక్ నౌ – పే లేటర్' విధానం అమలు చేస్తామని తెలిపారు. 'త్వరలో ఎస్ఎంఎస్ ట్రాకింగ్, ఓటీపీ డెలివరీ, జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నాం. 97–98 శాతం డెలివరీలు 24–48 గంటల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. బిజినెస్ కస్టమర్లకు 'బుక్ నౌ– పే లేటర్' విధానం అమలు చేస్తాం. పికప్ సేవలు, వాల్యూమ్ డిస్కౌంట్లతో ఎక్కువమంది వినియోగదారులకు సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. ప్రైవేట్ కొరియర్‌లతో పోలిస్తే తపాలాలో తక్కువ ధరలు ఉన్నాయి. తపాలా శాఖలో ఎయిర్ ఎక్స్‌ప్రెస్ కంటే 2 రెట్లు, సర్ఫేస్ లాజిస్టిక్స్ కన్నా 4 రెట్లు, లైట్ పార్శిల్స్‌కో పోల్చితే 6 రెట్లు తక్కువ ధరలు అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 1.6 లక్షల పోస్టాఫీసులు ఉన్నాయి. అమెజాన్, షిప్ రాకెట్‌ల డెలివరీలు అన్ని తపాలా ద్వారా జరిగేలా ఒప్పందం చేసుకుంటున్నాం. ఇది సేవల మార్పు కాదు, వ్యవస్థలో సంస్కరణ. ఇండియా పోస్టులో ఆర్థికాభివృద్ధికి కీలకం' అని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

మంగళవారం నుంచి గ్యారంటీడ్ నెక్స్ట్ డే ద్వారా 24 గంటల్లో పోస్ట్ డెలివరీ సేవలు ప్రారంభమ్యాయి. ఇప్పటివరకు 48 గంటల స్పీడ్ పోస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయి. దేశంలో 30 కోట్ల మంది ఈ–కామర్స్ వినియో గదారులకు తపాలా సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం.. పార్శిల్ మార్కెట్ విలువ రూ.90,000 కోట్లు ఉంది. రాబోయే ఆరేళ్లలో రూ.1.8 లక్షల కోట్లకు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చే సేవలతో గ్రామీణ ప్రాంతాల వారికి అధిక ప్రయోజనం చేకూరనుంది. లాజిస్టిక్స్‌లో 60 శాతం వాటా ఈ ప్రాంతాల నుంచే వస్తోంది.

## పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం

### - కేంద్రానికి సుప్రీం సూచన



పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్–2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

# రెండు దేశాలను భయపెడుతున్న 'చమురు బాంబు'

### ఒరిగిపోతున్న రష్యా ఆర్కిటిక్ మెటాగాజ్
### ఇటలీ, మాల్టాల్లో ఆందోళన



నడి సముద్రంలో రష్యా వదిలేసిన ఓ 'చమురు బాంబ్' రెండు దేశాలను కలవర పెడుతోంది. డ్రోన్ దాడిలో సగం కాలిన చమురు నౌక.. పర్యావరణ వినాశనానికి దారితీస్తుందనే భయాలు వెంటాడుతున్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ఆ రెండు దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. రష్యా జెండాతో ఉన్న ఆర్కిటిక్ మెటాగాజ్ చమురు నౌకపై మార్చి 3న దాడి జరిగింది. మధ్యధరా సముద్రంలో ప్రయాణిస్తుండగా తటస్థ జలాల్లో నౌకపై డ్రోన్లతో దాడులు చేశారు. ఈ విషయాన్ని రష్యా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ మార్చి 11న మీడియాకు వెల్లడించింది. మాల్టాకు ఆగ్నేయాన 168 నాటికల్ మైళ్ల దూరంలో ఘటన చోటుచేసుకుంది. ఉక్రెయిన్ నావెల్ డ్రోన్లు ఈ దాడికి పాల్పడినట్లు రష్యా ఆరోపించింది. అయితే, దీనిపై కీవ్ ప్రభుత్వంనుంచి ఎలాంటి స్పందనా లేదు. ముర్మాన్స్క్‌లోని రష్యన్ ఆర్కిటిక్ పోర్టు నుంచి ఈజిప్టువైపు వెళ్తుండగా ఘటన చోటుచేసుకొంది. దాడి సమయంలో నౌకలో 30మంది సిబ్బంది ఉండగా.. వీరిలో కొందరు గాయపడ్డారు. లైఫ్‌బోట్ సాయంతో వీరు అందులోనుంచి బయటపడ్డారు. ఆయిల్ ట్యాంకర్‌ను అక్కడే వదిలేసి సిబ్బంది వెళ్లిపోయారు. అయితే, నౌకలో 900 మెట్రిక్ టన్నుల డీజిల్, 60వేల మెట్రిక్ టన్నుల లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ (ఎల్ఎ) ఉంది. ఇప్పుడిదే భయాందోళనలు కలిగిస్తోంది.

ప్రస్తుతం ఈ నౌక మాల్టా, ఇటలీ తీరాల మధ్య తేలియాడుతోంది. సగం కాలిపోయి ఒకవైపునకు ఒరిగినట్టుగావున్న నౌక దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇందులోనుంచి చమురు సముద్రంలోకి లీకవుతోంది. అంతర్జాతీయ జలాల్లోనే నౌకపై దాడి జరిగినప్పటికీ.. బలమైన గాలుల కారణంగా ఇది ఇటలీ తీరానికి కొట్టుకొచ్చే ప్రమాదం ఉందని ఆ దేశ ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తోంది. చమురు, గ్యాస్‌తోనిండివున్న ఈ నౌక 'టైమ్ బాంబ్' సమానమేనని, దాన్ని తమ దేశ పోర్టులకు తీసుకురావొద్దని ఇటలీ మంత్రులు తమ ప్రధాని జార్జియా మెలోనీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు, మాల్టా కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు తెలిపింది.

ఈ నౌక కారణంగా పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్లోబల్ కన్జర్వేషన్ ఆర్గనైజేషన్ 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ చమురు ట్యాంకర్ సముద్రంలో మునిగితే.. సముద్ర జీవరాశికి ముప్పు తప్పదని హెచ్చరించింది. అంతేగాక, సుదీర్ఘకాలం నీటి కాలుష్యంతోపాటు క్రయోజనిక్ మేఘాలు ఏర్పడే ప్రమాదం ఉందని అంచనా వేసింది.

# 'షా' లక్ష్యంగా డ్రోన్ దాడి



### యూఏఈ గ్యాస్ క్షేత్రంలో పెద్దఎత్తున మంటలు

పర్షియన్ గల్ఫ్ చుట్టూ ఉన్న ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని 'షా' గ్యాస్‌క్షేత్రం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగగా.. అధికారులు అక్కడి కార్యకలాపాలను నిలిపివేశారు. గ్యాస్ క్షేత్రంపై జరిగిన డ్రోన్ దాడితో పెద్దఎత్తున మంటలు చెలరేగినట్టు అక్కడి మీడియా పేర్కొంది. దట్టమైన పొగ వ్యాపించిందని వెల్లడించింది. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది అతికష్టంమీద వాటిని అదుపులోకి తీసుకొచ్చారని తెలిపింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టంచేశారు. దాడిలో గ్యాస్ క్షేత్రానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు అక్కడ జరిగే కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. యూఏఈ తూర్పు తీరంలో ఉన్న ఒక చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరిగింది. మంగళవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగిందని యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ పేర్కొంది. ఫుజైరా సమీపంలోని ఒమన్ గల్ఫ్ ఆ నౌక ఉన్నట్టు తెలిపింది. దాడి కారణంగా ట్యాంకర్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు వెల్లడించింది. అయితే, ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొంది. ఇరాన్ ఈ క్షిపణి దాడికి పాల్పడినట్టు అనుమానం వ్యక్తంచేసింది. దాడిపై అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారని.. ఈ ప్రాంతం మీదుగా వెళ్తున్న నౌకలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# ఇరాన్‌కు మరో దెబ్బ!

### సెక్యూరిటీ చీఫ్ లారిజానీని మట్టుబెట్టామన్న ఇజ్రాయెల్



ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ అలీ లారిజానీని మట్టుబెట్టినట్టు ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ప్రకటించారు. లారిజానీని లక్ష్యంగా చేసుకుని టెహ్రాన్‌లో వైమానిక దాడులు జరిపినట్టు అంతకుముందు ఇజ్రాయెల్ సైనిక అధికారులు తెలిపారు. ఇతర దాడుల్లో ఐఆర్జీసీకి చెందిన బసిజ్ పారామిలిటరీ ఫోర్స్ కమాండర్ గోలమ్జా సోలేమాని హతమైనట్టు వెల్లడించారు. ఈ ఘటనలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. ఇటీవల మృతి చెందిన ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనికి లారిజానీ కుడిభుజంగా వ్యవహరించారు. దేశ భద్రత, ఇరాన్ అణు కార్యక్రమం తదితర వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించారు. 'సుప్రీం కౌన్సిల్ ఆఫ్ ది కల్చరల్ రివల్యూషన్'లోనూ సభ్యుడిగా ఉన్నారు. అలీ ఖమేనీ మరణానంతరం లారిజానీని ఇరాన్‌లో శక్తిమంతమైన నేతగా పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు.. గోలమ్రెజా సోలేమాని నేతృత్వంలోని బసిజ్ దళాలు ఇరాన్‌లో ప్రజా నిరసనలను ఉక్కుపాదంతో అణచివేశాయని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఆయనపై అమెరికా, ఈయూ ఆంక్షలు విధించాయి. బసిజ్ డిప్యూటీ కమాండర్, ఇతర ఉన్నతాధికారులను కూడా అంతమొందించినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. పాలస్తీనా ఇస్లామిక్ నేత అక్రమ్ అల్- అజౌరీ తదితరులపైనా దాడులు చేసినట్టు వెల్లడించింది. ఈ దాడుల్లో అల్- అజౌరీ మరణించి ఉండొచ్చని పేర్కొంది. గాజా, వెస్ట్‌బ్యాంక్ కేంద్రాలుగా ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొంటున్న వీరు టెహ్రాన్‌లోని ఒక సురక్షిత స్థావరంలో దాక్కుని ఉండగా దాడి చేసినట్టు తెలిపింది.

# మొజ్తాబాకు రష్యాలో చికిత్స

### ఖండించిన ఇరాన్.. ఇదో తరహా మానసిక యుద్ధమని వ్యాఖ్య



ఇరాన్‌పై జరిపిన దాడుల్లో ఆ దేశ నూతన సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ తీవ్రంగా గాయపడినట్లు అమెరికా పేర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చికిత్స కోసం మొజ్తాబాను రష్యా రాజధాని మాస్కోకు తరలించినట్టు కథనాలు వెలువడ్డాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆయనను వ్యక్తిగతంగా ఆహ్వానించినట్టు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. రష్యాలోని ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ ఈ కథనాలను తోసిపుచ్చినట్లు 'టాస్' న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. "ఇజ్రాయెల్- అమెరికా దాడులకు ముందు సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ.. వెనెజువెలా, రష్యాకు వెళ్లేందుకు యత్నించినట్టు తప్పుడు వార్తలు సృష్టించారు. ఇప్పుడేమో మొజ్తాబా ఖమేనీని చికిత్స కోసం రష్యాకు తరలించినట్లు కథనాలు వస్తున్నాయి. ఇదొక కొత్త తరహా మానసిక యుద్ధం. ఇరాన్ నేతలకు పారిపోవాల్సిన, షెల్టర్లలో దాక్కోవాల్సిన అవసరం లేదు. వారు ప్రజల మధ్యే ఉంటారు" అని కాజెమ్ జలాలీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. మరోవైపు.. ఈ వ్యవహారంపై స్పందించేందుకు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ నిరాకరించారు.

ఇటీవల ఇరాన్ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొజ్తాబా ఖమేనీపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సందేహాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆయన బతికే ఉన్నారా? లేదా? అనే విషయం తనకు తెలియదని స్పష్టం చేశారు. మొత్తాబా తీవ్రంగా గాయపడ్డారని.. ఆయన గుర్తుపట్టలేని విధంగా మారినట్టు భావిస్తున్నామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ అంతకుముందు తెలిపారు. అయితే, వీటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించలేదు. ఇరాన్ మాత్రం ఈ వాదనలను ఖండిస్తోంది.

# ఎవరు రాకున్నా.. నేను ఆగను!

### హార్మూజ్‌ను తెరిపించేందుకు ఒంటరిగానే ప్రయత్నిస్తా: ట్రంప్



ఇరాన్‌తో యుద్ధం వేళ.. బలప్రయోగం ద్వారా హార్మూజ్ జలసంధిని తెరిపించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ స్పందిస్తూ.. తమకు ఎవరి అవసరం లేదన్నారు. హార్మూజ్‌లో నౌకల రవాణాను పునరుద్ధరించేందుకు తాము ఒంటరిగానే ప్రయత్నిస్తామని చెప్పారు. "మాకు ఎవరి అవసరం లేదు. మాది ప్రపంచంలోనే అత్యంత బలమైన దేశం. అత్యంత శక్తిమంత మైన సైన్యం మాకుంది" అని అధ్యక్షుడు వ్యాఖ్యలు చేశారు. హార్మూజ్ జలసంధిపై మిత్ర దేశాలు కలిసి రాకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతోపాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురా లేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

# ప్రతీకారమే లక్ష్యం!

### అమెరికా, ఇజ్రాయెల్‌ను వదిలేది లేదు
### కాల్పుల విరమణకు ఛాన్సే లేదు
### మొజ్తాబా ఖమేనీ స్పష్టం



తమ దేశంపై దాడి చేసిన అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకోవడమే లక్ష్యమని ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేని స్పష్టం చేసినట్టు సమాచారం. ఖమేనికి సంబంధించిన వివరాలేవీ తెలియనప్పటికీ.. ఆయన మాత్రం ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతీకారంతోనే ఉన్నట్టు తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్‌లపై ప్రస్తుత యుద్ధ సమయంలో అనుసరించాల్సిన విధానంపై జరిగిన ఒక విధానపరమైన సమీక్షా సమావేశం సందర్భంగా ఖమేని ఈ మాటలు చెప్పినట్లు ఇరాన్ అధికార వర్గాలు తెలిపాయి.

అయితే, ఈ సమావేశానికి ఖమేని నేరుగా హాజరయ్యారా? లేదా? అనే విషయంలో స్పష్టత లేదు. ఇరాన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యుద్ధం ముదురుతున్న వేళ.. రెండు దేశాలతో కాల్పుల విరమణ, ఉద్రిక్తతలు తగ్గించే అంశంపై ఇరాన్ నేతలు ఖమేనితో చర్చలు జరిపారు. ఉద్రిక్తతలు తగ్గించి, శాంతి, కాల్పుల ఒప్పందంవంటి అంశాల్లో రెండు దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన కొన్ని ప్రతిపాదనల్ని ఇరాన్ నేతలు ఆయన ముందుంచారు. కానీ, ఖమేని మాత్రం వాటిని తిరస్కరించారు. అమెరికా, ఇజ్రాయెల్‌లపై ప్రతీకారమే తమ లక్ష్యమని, తమ దేశ పౌరుల్ని చంపిన వారినుంచి తగిన పరిహారం పొందాల్సిందేనని ఖమేని స్పష్టం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు పరిమిత స్థాయిలోనే ప్రతీకార చర్యలకు దిగామని, అనుకున్నది సాధించేవరకు తమ చర్యలు కొనసాగుతాయని, అంతవరకు ఇది తమ ప్రాధాన్యంగా ఉంటుందని అయన స్పష్టం చేశారు.

ఇరాన్ ఎప్పటికీ వెనకడుగు వేయదని, ఎప్పటికీ ప్రతిఘటిస్తూనే ఉంటుందని ఖమేని అన్నారు. అయతొల్లా ఖమేని మరణానికే కాదని, ప్రతి ఇరాన్ పౌరుడి మరణానికి పూర్తి శక్తి సామర్థ్యాలతో ప్రతీకారం తీర్చుకుంటామన్నారు. అయితే, ప్రస్తుతం ఖమేని ఎక్కడ ఉన్నారనేదానిపై స్పష్టత లేదు. ఆయన రష్యాలోని మాస్కోలో చికిత్స తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# సౌతాఫ్రికాపై న్యూజిలాండ్ ఘన విజయం

తొలి టీ20లో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన ఓటమికి న్యూజిలాండ్ ప్రతీకారం తీర్చుకుంది. రెండో టీ20 మ్యాచ్‌లో ప్రొటీస్ జట్టుపై 68 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిం ది. టీ20 ప్రపంచకప్–2026లో రన్నరప్‌గా నిలిచిన కివీస్.. ప్రస్తుతం స్వదేశంలో సౌతాఫ్రికాతో ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడుతోంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మంగళవారం హామిల్టన్ వేదికగా కివీస్, సౌతాఫ్రికా మధ్య రెండో టీ20 మ్యాచ్ జరిగింది. టాస్ ఓడిన కివీస్.. సౌతాఫ్రికా ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. టాపార్డర్‌లో ఓపెనర్ టామ్ లాథమ్ (11), వన్‌డౌన్ బ్యాటర్ టిమ్ రాబిన్సన్ (1) నిరాశపర్చా రు. అయితే మరో ఓపెనర్ డెవాన్ కాన్వే అర్ధ శతకం (60)తో రాణించాడు. మిగిలిన వారిలో నిక్ కెలీ (21), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (21) పర్వాలేదనిపించారు. చివర్లో కోల్ మెకాంచి (12 బంతుల్లో 18), జోష్ క్లార్క్‌సన్ (9 బంతుల్లో 26) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. ఇక సఫారీ బౌలర్లలో వియాన్ ముల్డర్ రెండు వికెట్లు సాధించగా.. గెరాల్డ్ కోయెట్జి, ఒట్నీల్ బార్ట్‌మాన్, కెప్టెన్ కేశవ్ మహరాజ్, జార్జ్ లిండే తలో వికెట్ తీశారు. ఇక 176 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టుకు ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్లు కొన్నోర్ ఎస్తరూజెన్ (8), వియాన్ ముల్డర్ (16) స్వల్ప పరుగులకే పెవిలియన్ చేరారు. వన్‌డౌన్‌లో వచ్చిన టోనీ జార్జి (1) కూడా నిరాశపరిచాడు. మిగిలిన వారిలో జార్జ్ లిండే 12 బంతుల్లో 33 పరుగులు చేసి.. విజయం కోసం కాసేపు పోరాడాడు. రూబిన్ హెర్మాన్ (19) కూడా పర్వాలేదనిపించాడు. మిగిలిన వారంతా చేతులెత్తేయడంతో 15.3 ఓవర్లలో 107 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌటైంది. కివీస్ బౌలర్లలో లాకీ ఫెర్గూసన్, బెన్ సియర్స్ చెరో మూడు వికెట్లతో సౌతాఫ్రికా ఓటమిని శాసించారు. అలానే శాంట్నర్ రెండు, మెకాంచి, జేమ్స్ నీషమ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో న్యూజిలాండ్ సిరీస్‌ను ప్రస్తుతానికి 1–1తో సమం చేసింది. తొలి టీ20లో సౌతాఫ్రికా గెలిచిన సంగతి తెలిసిందే. శు క్రవారం ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా మూడో టీ20 జరగనుంది.



## జట్టులో లేకపోయినా అత్యుత్తమ క్రికెటర్‌నే



ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను జట్టు నుంచి అనూహ్యంగా తప్పించిన విషయం తెలిసిందే. టీ20 ప్రపంచ కప్‌నకు కూడా అతడిని ఎంపిక చేయలేదు. ఈ క్రమంలో లివింగ్‌స్టోన్ ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్, మేనేజింగ్ డైరెక్టర్ రోబ్ కీల వ్యవస్థ తనకు అన్యాయం చేసిందన్నాడు. 'నన్ను ఎందుకు తీసేయాల్సి వచ్చిందని అడిగితే ఎవరూ సమాధానం చెప్పలేదు. నన్ను తీసేస్తున్నట్టు కాల్ చేసి చెప్పారు. ఆ ఫోన్ కాల్‌లో నాతో ఒక్క నిమిషం కూడా మాట్లాడలేదు. ఎందుకు నన్ను తప్పించా రని అడిగితే.. 'వేరే ఆటగాడికి అవకాశం ఇస్తున్నాం' అని మాత్రం చెప్పారు. ఆ తర్వాత నాతో ఎవ్వరూ మాట్లాడలేదు. ప్రస్తుత కెప్టెన్ హ్యారీ బ్రూక్ మాత్రం ఒక మెసేజ్ పంపాడు. జట్టులో ఉంటేనే ఏ ప్లేయర్‌కైనా విలువ ఉంటుంది. బయటకు వచ్చాక ఎవరూ పట్టించుకోరు. 'నేను మేనేజ్‌మెంట్‌కు కాల్ చేసినా.. బిజీగా ఉన్నామంటూ నాతో మాట్లాడడానికి కూడా ఇష్టపడలేదు. నాకు మళ్లీ జాతీయ జట్టులో అవకాశం వస్తుం దా? లేదా? అనే దానిపై నాకూ స్పష్టత లేదు. కానీ, ఇంగ్లండ్ క్రికెట్‌లో అత్యుత్తమ వైట్ బాల్ ఆటగాళ్లలో నేనూ ఒకడిననే నమ్మకం నాకుంది. ఎవరో కొంత మంది వల్ల నేను జట్టులో లేకపోవచ్చు. కానీ ఆట పట్ల నాకున్న ఇష్టం, ఆడగలే సామర్థ్యం మాత్రం తగ్గిపోదు' అని లివింగ్‌స్టోన్ అన్నాడు. ఇదిలా ఉండ గా.. లివింగ్‌స్టోన్ చివరిసారిగా 2025 మార్చిలో ఇంగ్లండ్ తరఫున ఆడాడు. ప్రస్తుతం ఆయన ఫ్రాంచైజీ క్రికెట్‌లో బిజీగా ఉన్నాడు. ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అతడిని రూ.13.6 కోట్లకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.

## కాబూల్ ఆసుపత్రిపై దాడి..

***పాక్‌పై అఫ్గానిస్థాన్ క్రికెటర్ల ఆగ్రహం***



అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌పై పాకిస్థాన్ జరిపిన భారీ వైమానిక దాడి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఈ దాడిలో దాదాపు 400 మంది ప్రాణాలు కోల్పోగా, 250 మందికి పైగా తీవ్ర గాయాలపాల య్యారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న ఆసుపత్రిపై ఈ దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ డిప్యూటీ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రాట్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం సృష్టించిన నేపథ్యంలో అఫ్గాన్ క్రికెటర్లు తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై అఫ్గాన్ స్టార్ స్పిన్నర్ రషీద్‌ఖాన్ స్పందించాడు. 'కాబూల్‌లో పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల వల్ల అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్తలు నన్ను తీవ్రంగా కలిచివేస్తున్నాయి. ప్రజల ఇళ్లు, విద్య, వైద్య సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి వాటికి పాల్పడటం నేరం. ఇది హేయమైన చర్య. పవిత్ర రంజాన్ మాసంలో అమా యక ప్రజల ప్రాణాలు తీయడం అత్యంత బాధాకరం. ఈ ఘట నపై ఐక్యరాజ్యసమితి సహా మానవ హక్కుల సంస్థలు దర్యాప్తు చేయాలి' అని రషీద్ ఖాన్ డిమాండ్ చేశాడు. కాబూల్ ఘటనపై అఫ్గానిస్థాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన యువకులు బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రి గేటు వద్ద తల్లిదండ్రు లు తమ కుమారుల పేర్లు పిలుస్తూ అలాగే ఉండిపోయారు. రంజాన్ మాసంలో తమ పిల్లల జీవితాలు ముగిసిపోయాయని రోదిస్తున్నారు. ఇంతకంటే హృదయవిదారకం మరొకటి ఉంటుం దా? అని ఆవేదన వ్యక్తం చేశాడు.

## ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్?




ఐపీఎల్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్ ఎవరనే విషయం పై అనిశ్చితి కొనసాగుతోంది. ఇప్పటివరకు ఆ బాధ్యతలు చేపట్టిన ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఆరంభ మ్యాచ్‌లకు మాత్రమే అతడు దూరమవ్వనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరి కమిన్స్ ఐపీఎల్‌కు పూర్తిగా అందుబాటులో ఉంటాడా? అతడు దూరమైతే జట్టును నడిపించేది ఎవరు? అనే అంశం ఆసక్తిక రంగా మారింది. నిరుడు వెస్టిండీస్‌తో టెస్టు మ్యాచ్‌లో వెన్ను గాయానికి గురైన కమిన్స్.. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్‌లో ఒక్క టెస్టు మాత్రమే ఆడాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ టోర్నీకి కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు అతడు దూరమవ్వొచ్చని సమాచారం. అతడి స్థానంలో ట్రావిస్ హెడ్ లేదా అభిషేక్ శర్మ తాత్కాలిక కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా జట్టు పగ్గాలు స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ తన సారథ్యంలో తొలిసారి ఝార్ఖండ్‌ను విజేతగా నిలిపాడు. 2016 అండర్ 19 ప్రపంచ కప్‌లోనూ కెప్టెన్‌గా ఉన్నాడు. భారత్ టీ20 ప్రపంచ కప్ నెగ్గడంలోనూ ఇషాన్ 317 పరుగులు చేసి కీలక పాత్ర పోషించాడు. కాగా అతడిని ఎస్ఆర్‌హెచ్ 2025 మెగా వేలంలో రూ.11.25 కోట్లకు దక్కించుకుంది. మరోవైపు అభిషేక్ శర్మ కూడా 2016 అండర్ 19 ఆసియా కప్‌లో ఇండియాకు కెప్టెన్‌గా చేశాడు. దీనిపై ఎస్ఆర్‌హెచ్ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

# ఐపీఎల్‌లో ఇంకా కలగానే ఆ ఆటగాళ్ల కోరిక!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటే క్రికెట్ ప్రియులకు పండగలాంటిది. ఈ లీగ్‌లో సెంచరీలు, హాఫ్ సెంచరీలు, వికెట్ల వేటలో ప్లేయర్లు దూసుకుపోతుంటారు. అలానే ప్రతి మ్యాచ్‌లో చక్కటి ప్రదర్శన చేసిన ఒకరికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా ఇవ్వడం జరుగుతుంది. చాలా మంది ప్లేయర్లు వివిధ మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌ను గెలుచుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే.. ఐపీఎల్ చరిత్రలో కొందరు స్టార్ ప్లేయర్లు ఒకే జట్టుపై దశాబ్ద కాలానికి పైగా ఆడుతున్నా.. నేటికీ ఆ జట్టుపై ఒక్కసారి కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలవలేకపోవడం గమనార్హం.

ఐపీఎల్ 2026 సీజన్ ఈ నెల 28న ప్రారంభం కానున్న తరుణంలో ఈ అంశం తెరపైకి వచ్చింది. రికార్డుల రారాజు, టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి ఒక జట్టుపై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్



అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌తో 33 మ్యాచ్‌ల్లో కోహ్లీ ఎన్నో పరుగులు చేసినప్పటికీ, ఆ జట్టుపై ఒక్కసారి కూడా ఈ అవార్డును అందుకోలేకపోయాడు. అలానే చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ముంబై ఇండియన్స్‌పై ఏకంగా 37 మ్యాచ్‌లు ఆడినప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకోలేదు. అలానే టీమిండియా క్రికెటర్ దినేశ్ కార్తీక్.. ఇప్పటివరకు చెన్నైపై 33 మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఒక్క అవార్డు కూడా సాధించలేకపోయాడు. అలానే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై కూడా కార్తీక్ ఈ అవార్డును గెలవలేకపోయాడు. కేకేఆర్ జట్టుపై భువనేశ్వర్ కుమార్ ఎన్నో కీలక వికెట్లు పడగొట్టాడు. కానీ, ఆ జట్టుతో తలపడిన 30 మ్యాచ్‌ల్లో ఒక్కసారి కూడా అతణ్ని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించలేదు. మాజీ ప్లేయర్ రాబిన్ ఉతప్ప ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై తన కెరీర్‌లో 28 మ్యాచ్‌లు ఆడాడు. అయితే ఢిల్లీపై అతడు ఒక్కసారీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు. మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ ఎందరో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టినప్పటికీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌పై ఆడిన 27 మ్యాచ్‌ల్లో ఈ అవార్డును అందుకోలేపోవడం విశేషం. అలానే ఇంకా చాలా మంది ప్లేయర్లు కొన్ని జట్లపై ఎన్నో మ్యాచులు ఆడినప్పటికీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌ను గెలవలేకపోయారు. ఈ క్రమంలో ఐపీఎల్ నుంచి కొందరు ప్లేయర్లు రిటైర్ కాగా.. మరికొందరు కొనసాగుతున్నారు. ఐపీఎల్ 2026లోనైనా ఈ ఆటగాళ్లు ఈ రికార్డులను చెరిపివేస్తారో లేదో చూడాలి.

చైతన్య రథం

# సినిమా

బుధవారం 18 మార్చి 2026 X

## ఫస్ట్ సీన్‌లో చూస్తూ ఉండిపోయా..!



హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ నటించిన తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఉగాది కానుకగా మార్చి 19న ప్రేక్షకుల ముందుకు వస్తోన్న చిత్రంలో పవన్‌తో కలిసి సందడి చేసేందుకు నటి శ్రీలీల సిద్ధమైంది. ఈ సందర్భంగా వరుస ఇంటర్వ్యూలిస్తూ శ్రీలీల ఆసక్తికర విషయాలు పంచుకుంది. "అప్పట్లో పవన్ కళ్యాణ్ వేసుకున్న డ్రెస్‌లు ఇప్పుడు మళ్లీ ట్రెండవుతున్నాయి. ఆయన 'ఖుషి' సినిమా అంటే నాకెంతో ఇష్టం. 'జల్సా'లో ఇలియానాతో ఉండే కొన్ని సీన్స్ భలే సరదాగా అనిపిస్తాయి. మా అమ్మ ఆయన అభిమానే. నేను ఆయనతో సినిమా చేస్తున్నానని చెప్పగానే నాకంటే ఎక్కువ సంతోషించారు. పవన్ కళ్యాణ్‌తో ఫస్ట్ సీన్ చేస్తున్నప్పుడు నేను ఆశ్చర్యంతో అలా ఆయన్ని చూస్తూ ఉండిపోయా. శ్రీలీల అంటే డ్యాన్స్.. డ్యాన్స్ అంటే శ్రీలీల. దీన్ని హరీశ్ శంకర్ బ్రేక్ చేసేందుకు ప్రయత్నించారు. పవన్‌కు నాకూ మధ్య డ్యాన్స్ మూమెంట్స్ లేవు. ఒక్క స్టెప్ ఉంది అంతే. చాలా క్యూట్ సన్నివేశాలున్నాయి. ముక్కుసూటిగా మాట్లాడేవాళ్లు నిజాయితీగా ఉంటారు. హరీశ్ శంకర్ అలాంటి వ్యక్తే. పవన్‌కు బిడియం ఎక్కువ.. కానీ, ఫ్యాన్స్‌కోసం అని చెప్పగానే ఎలాంటి సీన్ అయినా చేసేస్తారు. ఆయనకు జోడీగా నటించాలని ప్రతి హీరోయిన్ కలలుకంటుంది. చిన్న చిన్న వాటిని కూడా ఆయన ఆస్వాదిస్తారు. షూటింగ్ సమయంలో చెట్లను చూసి మురిసిపోతూ ఉండేవారు. ఈ ఓటీటీల కాలంలో కూడా సినిమాలకు ఆదరణ దక్కుతుందంటే మ్యూజిక్ కూడా ఒక కారణం. 'ఉస్తాద్ భగత్ సింగ్ ' సంగీతం కూడా అదిరిపోతుంది. ఒకవైపు సినిమాలు, ఒకవైపు ఎంబీబీఎస్ రెండూ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. అమ్మ డాక్టర్ కావడం నాకు ప్లస్ పాయింట్. ఇంట్లో పాఠాలు చెప్పేది. డాక్టర్ అయ్యాను. దానికి కూడా పవర్ స్టారే స్ఫూర్తి. ఆయన ఒకవైపు సినిమాలు చేస్తూనే.. డిప్యూటీ సీఎం అయ్యారు కదా..! నా కాలేజ్ లైఫ్‌ను సెట్స్‌కు తీసుకురాలేదు. కాలేజీకే పరిమితం చేశా. అందుకే ఎక్కడా పోస్టు కూడా పెట్టలేదు. కొంతమంది ఫ్రెండ్స్, వైవాలో తిట్టించుకోవడం.. తదితర అంశాలను ఎంజాయ్ చేశా"

## అది పైశాచిక ఆనందం..



విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న కథనాలపై నటి ఖుష్బూ స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. "ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి" అన్నారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. "ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యలకంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను" అని ఖుష్బూ అన్నారు.

## శర్వాతో బుట్టబొమ్మ జోడీ?





శర్వానంద్ ఈ ఏడాది ఇప్పటికే ఒక హిట్‌ను తన ఖాతాలో వేసుకోగా, ఆయననుంచి రాబోతున్న 'బైకర్', 'భోగి' చిత్రాలపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. ఈ క్రమంలోనే శర్వానంద్ ఒక క్రేజీ ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో శర్వానంద్ జతకట్టబోతున్నారు. ఈ చిత్రానికి 'జార్జ్ కృష్ణ' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2027 సంక్రాంతి విడుదలే లక్ష్యంగా సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరో తాజా అప్డేట్ ఏమిటంటే.. ఇందులో శర్వానంద్ సరసన బుట్టబొమ్మ పూజా హెగ్డే నటించే అవకాశం ఉందట. పూజా హెగ్డే ప్రస్తుతం విజయ్ సరసన నటించిన తన భారీ తమిళ చిత్రం 'జన నాయగన్' విడుదల కోసం ఎదురుచూస్తోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, 2022 తర్వాత పూజా హెగ్డే నటిస్తున్న పూర్తి స్థాయి తెలుగు సినిమా ఇదే అవుతుంది. ఈ ప్రాజెక్ట్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## మిడిల్ ఏజ్ జెంటిల్‌మెన్‌గా..

సూర్య కథానాయకుడిగా దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' టీజర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో రికార్డులు సృష్టిస్తోంది. ఈ సినిమాలో సూర్యను ఒక డీసెంట్ మిడిల్ ఏజ్ జెంటిల్‌మెన్‌గా చూపిస్తూ, ఆయనలోని 'వింటేజ్' మ్యాజిక్‌ను వెంకీ అట్లూరి మళ్లీ వెండితెరపైకి తెచ్చారు. ఈ టీజర్‌లో సూర్య లుక్, ఆయన పాత్రలోని హుందాతనం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ టీజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త మైలురాయిని చేరుకుంది. దాదాపు 1.3 మిలియన్ అకౌంట్లు ఈ టీజర్‌ను షేర్ చేయడం గమనార్హం. ఇటీవల కాలంలో ఒక తమిళ చిత్ర టీజర్‌కు ఈ స్థాయిలో రెస్పాన్స్ రావడం ఇదే మొదటిసారి అని సినీవర్గాలు పేర్కొంటున్నాయి. సూర్య–వెంకీ అట్లూరి కాంబినేషన్‌పై ఉన్న క్రేజ్‌కు ఈ గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ చిత్రంలో మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ స్టార్స్ రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమాకు జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూలై 2026లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది.



### ఆ స్టార్ హీరోయిన్లు ఎవరో?



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలున్నాయి. కాగా ఈ సినిమా ప్రచార కంటెంట్ కారణంగా ఇప్పటికే భారీ బజ్‌ను సొంతంచేసుకుంది. ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కావాల్సి ఉంది. ఈ సినిమాలోని ఓ ప్రత్యేక గీతానికి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈప్రత్యేక గీతంలో పలువురు నటీమణులు కనిపించనున్నారు. ఇందుకోసం నటీమణుల ఎంపికపై దర్శకుడు బుచ్చిబాబు దృష్టి సారించారట. ఒకవేళ ఈవార్త నిజమైతే, స్టార్ హీరోయిన్లు ఈ సాంగ్‌లో కనిపిస్తే.. కచ్చితంగా ఈ సినిమాపై ఉన్న అంచనాలు ఇంకా రెట్టింపు అవుతాయి. ఇక ఈ సినిమాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మించింది. మైత్రి మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పించాయి. ఇక ఈసినిమా క్లైమాక్స్‌విషయానికి వస్తే.. ఓ భారీ ప్రమాదం కారణంగా హీరో పాత్రకి కాళ్ళు పోతాయని.. అయినప్పటికీ రన్నింగ్‌లో హీరో ఛాంపియన్ అవుతాడని.. సినిమా చాలా ఎమోషనల్‌గా ఉంటుందని వార్తలు వస్తున్నాయి. కాగా, ఇప్పటి వరకూ చరణ్ నుంచి వచ్చిన అన్ని చిత్రాలకంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందట.

## తాతకు అతీతశక్తులుంటే..

బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సరికొత్త చిత్రం 'ది గ్రేట్ గ్రాండ్ సూపర్ హీరో: ఏలియన్స్ కా ఆగమన్'. జీ స్టూడియోస్ సమర్పణలో మనీష్ సైనీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఒక సరికొత్త ఫాంటసీ కామెడీ డ్రామాగా రాబోతుండగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ టీజర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. టీజర్ చూస్తుంటే.. ఒక పాఠశాల విద్యార్థి తన కుటుంబ రహస్యం గురించి స్నేహితుడితో చెప్పడంతో ప్రారంభమవుతుంది. తన తాతయ్యకు అద్భుత శక్తులు ఉన్నాయని, ఒకవేళ ఆ విషయం బయటపడితే తాతయ్య శక్తులు కోల్పోవడమే కాకుండా, భూమిపై ఏలియన్స్ దాడి చేసే అవకాశం ఉందని ఆ బాలుడు భయపడతాడు. ఇక టీజర్ చివరలో జాకీ ష్రాఫ్ సూపర్ హీరో కాస్ట్యూమ్‌లో మెరిసి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత ఆయన మళ్లీ సూపర్ హీరో పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో జాకీ ష్రాఫ్‌తోపాటు ప్రతీక్ బబ్బర్, భాగ్యశ్రీ, శరత్ సక్సేనా, సాహర్ష్ శుక్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం 2026 వేసవి కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

